RNI Reg-No. 69176/96

ESTD : 1994

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

Published from Hyderabad, CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి :27 సంచిక : 359 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: మంగళవారం 18-07-2023 పేజీలు : 8 వెల: 3-00

## తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక



**హైదరాబాద్, జూలై 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణలో రాగల నాలుగు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం నుంచి మంగళవారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, నిజామాబాద్, జయశంకర్, ములుగు, భద్రాద్రి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో మిగతా 2లో..



# తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే

# గొప్ప పండుగ బోనాలు ఉత్సవాలు

### మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్, జూలై 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే గొప్ప పండుగ బోనాల ఉత్సవాలని మంత్రి తలసాని శ్రీనివాస్ అన్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం ఉమ్మడి దేవాలయాల ఆధ్వర్యంలో చేపట్టిన అంబారిపై అమ్మవారి ఊరేగింపునకు చార్మినార్ వద్ద మంత్రి ఘనస్వాగతం మిగతా 2లో..

## 24 గంటల కరెంట్‌పై ఆగని సవాళ్లు

● వ్యవసాయానికి నియంత్రిత విద్యుత్ సరఫరా ● త్రీఫేజ్ ఇవ్వకుండా సింగిల్ ఫేజ్‌తో మోసం

● ఉచిత విద్యుత్ పేరుతో 8 వేలకోట్లు మాయం ● ఎక్కడికి రమ్మంటే అక్కడికి చర్చకు వస్తానన్న రేవంత్



**హైదరాబాద్, జూలై 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణలో కరెంటు సరఫరా 24 గంటలు ఉండడం లేదని తాను నిరూపిస్తానని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మరోమారు సవాలు చేశారు. ఈ విషయం నిరూపించడానికి మంత్రి కేటీఆర్ ఎక్కడికి రమ్మంటే అక్కడికి తాను వస్తానని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో త్రీ ఫేస్ కరెంటుపై అధికారులు నియంత్రణ పాటిస్తున్నారని, సింగిల్ ఫేజ్ కరెంటు మాత్రమే 24 గంటలు ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. గాంధీ భవన్‌లో రేవంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో ప్రభుత్వ తీరును మరోమారు దుయ్యబట్టారు. వ్యవసాయానికి 24 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నామని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కోత విధిస్తారంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారంపై టీపీసీసీ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఉచిత విద్యుత్, లాగ్‌బుక్‌పై సీఎండీ ప్రభాకర్ రావు స్వయంగా మాటదాటవేశారంటూ జనవరి 30, 2023 నాటి ఓ పేపర్ క్లిప్పింగ్‌ని రేవంత్ రెడ్డి మీడియా ముందు మిగతా 2లో..

## అమిత్ షా చేతుల మీదుగా డ్రగ్స్ ధ్వంసం




**న్యూఢిల్లీ, జూలై 17 (ఆర్ఎన్ఎ):** దేశంలో ఇవాళ ఓ భారీ పరిణామం చోటు చేసుకుంది. భారీ మొత్తంలో డ్రగ్స్‌ను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ధ్వంసం చేసింది. కేంద్ర హోం మంత్రి వర్చువల్‌గా బటన్ నొక్కి ఈ కార్యక్రమం ప్రారంభించి.. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆ ధ్వంసాన్ని వీక్షించారు. ఢిల్లీలో ఇవాళ కేంద్రం హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలో డ్రగ్స్ ట్రాఫికింగ్ అండ్ నేషనల్ సెక్యూరిటీ ప్రాంతీయ సదస్సు జరిగింది. ఈ భేటీ నుంచే ఆయన లక్షా 44 వేల కేజీల డ్రగ్స్‌ను నాశనం చేయడాన్ని ప్రారంభించి.. వీక్షించారు. ఈ డ్రగ్స్ మొత్తం విలువ సుమారు రూ. 2,416 కోట్లు ఉంటుందని తేలింది. ఎన్సీబీ.. యాంటీ నార్కోటిక్స టాస్క్ ఫోర్స్ సమన్వయంతో ఈ ఆపరేషన్‌ను మిగతా 2లో..

## మహారాష్ట్ర రాజకీయంలో మరో కీలక పరిణామం

### మరోసారి శరద్ పవార్‌ను కలిసిన అజిత్ పవార్



**ముంబయి, జూలై 17 (ఆర్ఎన్ఎ):** మహారాష్ట్ర రాజకీయంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. మంత్రివర్గ విస్తరణ అనంతరం ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్‌తో అజిత్ పవార్ కలిసిన విషయం తెలిసిందే. అయితే అజిత్ పవార్ వరుసగా రెండోరోజు శరద్ పవార్‌తో భేటీ అవ్వడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ మేరకు అజిత్ మాట్లాడుతూ.. కేవలం అశీస్సులు తీసుకోవడానికే శరద్ పవార్‌ను కలిశానని అజిత్ పవార్ చెప్పారు. ఏక్‌నాథ్ షిండే వర్గంతో చేతులు కలిపిన అజిత్ పవార్ మంత్రి పదవులు స్వీకరించిన అభ్యర్థులతో కలిసి నిన్ననే శరద్ పవార్‌ను కలిశారు. కాగా.. నిన్న ఆదివారం అయినందున కొంత మంది రాలేకపోయారని నేడు సమావేశం అనంతరం మాట్లాడారు. శరద్ పవార్ తమ అభ్యర్థనలను మౌనంగా విన్నారని, ఏమీ మాట్లాడలేదని అజిత్ పవార్ చెప్పారు. నేడు మహారాష్ట్రలో అసెంబ్లీ సమావేశం జరిగింది. అయితే.. శరద్ పవార్ నేతృత్వంలోని ఎమ్మెల్యేలు ప్రతిపక్షంలోనే ఉంటామని తీర్మాణం చేయాల్సి ఉంది. ఆ తీర్మాణాన్ని స్పీకర్‌కు పంపాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అజిత్ పవార్ మరోసారి కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు ఢిల్లీలో ఎన్డీయే నిర్వహించనున్న సమావేశానికి అజిత్ పవార్ రేపు వెళ్లనున్నారు. ఇటీవల నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నుంచి తిరుగుబాటు చేసిన అజిత్ పవార్ సహా పలువురు నేతలు ఆదివారం ముంబైలో శరద్ పవార్‌ను కలిశారు. అయితే, శరద్ పవార్‌ను కలిసిన వారిలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌తో పాటు ప్రఫుల్ పటేల్, ఛగన్ భుజ్‌బల్, దిలీప్ పాటిల్ తదితరులు ఉన్నారు. ఎన్సీపీని ఐక్యంగా ఉంచాలని కోరినట్టు పేర్కొన్నారు.

## సుప్రీంలో సీనియర్ హోదా

### కొత్త మార్గదర్శకాలు జారీ



**న్యూఢిల్లీ, జూలై 17 (ఆర్ఎన్ఎ):** సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాదుల నియామకం విషయంలో నూతన మార్గదర్శకాలు జారీ అయ్యాయి. భారత సుప్రీంకోర్టు ద్వారా సీనియర్ న్యాయవాదుల హోదా కోసం మార్గదర్శకాలు– 2023 పేరిట దీనిని విడుదల చేసింది సర్వోన్నత న్యాయస్థానం. కొత్తగా వయో పరిమితి విధింపుతోపాటు పలు నిబంధనలనూ చేర్చింది. ఇందిరా జైసింగ్ వర్సెస్ సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా.. ఈ ఏడాది మే 12వ తేదీన వెల్లడించిన ఆదేశాలనుసారం ఈ మార్గదర్శకాలు విడుదల చేసినట్లు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం.. ఈ కేసులో తీర్పు వెలువరించిన రెండు నెలలకు కొత్త మార్గదర్శకాలను విడుదల చేయడం గమనార్హం. ఇక తీర్పులో.. మిగతా 2లో..

## వర్షాలతో సరుకు రవాణా బంద్

### తమిళనాడులో నిలిచిపోయిన 75వేల ట్రక్కులు



**చెన్నై, జూలై 17 (ఆర్ఎన్ఎ):** ఉత్తరభారత దేశంలో వర్షాలు బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. వానల ధాటికి కాలువలు, వాగులు వంకలు నదులను తలపిస్తున్నాయి. రోడ్లు దెబ్బతిని రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. వీటితో పాటు సరుకు రవాణా కూడా బంద్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఉత్తరాదిలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లాల్సిన వేలాది ట్రక్కులు తమిళనాడులో నిలిచిపోయాయి. ఈ ట్రక్కులలో కొబ్బరికాయలు, సజ్జలు, స్టార్చ్, ఆరోగ్య సంరక్షణ మందులలో పదార్థాలుగా ఉపయోగించే ముడి పదార్థాలు, అగ్గిపెట్టెలు, క్రాకర్లు, వస్త్రాలు ఉక్కు మరియు ఇనుము పదార్థాలు వంటివి లోడ్లతో కూడిన 75 వేలకుపైగా ట్రక్కుల సరుకుని ఉత్తరాది రాష్ట్రాలకు రవాణా చేయాల్సి ఉంది. ప్రస్తుతం ఈ ట్రక్కులన్నీ తమిళనాడులోని మిగతా 2లో..

## ఢిల్లీ ఆర్డినెన్స్‌పై సుప్రీంలో విచారణ

### 20వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం



**న్యూఢిల్లీ, జూలై 17 (ఆర్ఎన్ఎ):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఢిల్లీ అధికారాలను గుప్పిట్లో పెట్టుకునేలా తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌ను సవాల్ చేస్తూ ఆప్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం సోమవారం విచారణ జరిపింది. ఆర్డినెన్స్ రాజ్యాంగ బద్ధతపై కేజ్రీవాల్ సర్కారు పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఈ పిటిషన్ రాజ్యాంగ ధర్మాసనానికి సూచించనున్నట్లు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంటూ.. వాదనలు వినేందుకు కేసు విచారణను మిగతా 2లో..

## అవకాశ వాదంతో ప్రతిపక్షాలు భేటీ

### ప్రతిపక్షాల సమావేశాలపై బిజెపి విమర్శ



**న్యూఢిల్లీ, జూలై 17 (ఆర్ఎన్ఎ):** కేవలం అధికార దాహంతో అంతకు మించిన అవకాశ వాదంతో ప్రతిపక్షాలు బెంగళూరు భేటీ తలపెట్టాయని బిజెపి సోమవారం విమర్శించింది. ఈ నేతలకు ప్రజల కన్నా దేశం కన్నా తమ పవర్‌పైనే దృష్టి అని ఇక్కడ సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ చెప్పారు. ప్రతిపక్ష బృందం దేశానికి ఇప్పుడే కాదు ఎప్పటికీ ఏ మంచి చేయలేదన్నారు. ఇక ఢిల్లీలో ఇప్పటికీ జనం వరద తాకిడితో తల్లడిల్లుతూ ఉంటే, ముఖ్యమంత్రి కేజ్రీవాల్ వారిని పట్టించుకోకుండా బెంగళూరుకు చెక్కేస్తున్నాడని విమర్శించారు. విపక్షాలలో ఒకపార్టీకి మరో పార్టీకి పడదు. అయితే అధికారం లక్షంతోనే కలిసిసాగే సర్దుబాట్లకు దిగుతున్నాయి. ఆయా పార్టీలు తమ ఉనికిని ఫణంగా పెట్టుకుని ఒక్కతాటికి చేరుతాయా? చేరినా ఇది చిత్తశుద్ధితో జరిగే పరిణామమమేనా అనేది కీలక ప్రశ్న అని బిజెపి స్పందించింది.

## రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నిరసలు

❑ రేవంత్ వ్యాఖ్యలపై రైతులతో ఆందోళన ❑ కాంగ్రెస్‌ను పాతాళానికి తొక్కాలన్న ఎర్రబెల్లి



**హైదరాబాద్, జూలై 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అనవసరమన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు 'రైతు సమావేశాలు' నిర్వహించారు. రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై సమావేశాల్లో అవగాహన కల్పించారు. పలు చోట్ల రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతుల జోలికొస్తే కాంగ్రెస్ అడ్రస్‌ను గల్లంతు చేస్తామని హెచ్చరించారు. కెటిఆర్ పిలుపుతో 'మూడు పంటలు టీఆర్ఎస్ నినాదం–మూడు గంటల కరెంటు కాంగ్రెస్ మిగతా 2లో..

## రైతుల జోలికి వస్తే ఖబర్దార్

● మంత్రి సమక్షంలో వృద్ధురాలు హెచ్చరిక ● చంద్రబాబు వారసుడు రేవంత్ అన్న మంత్రి గౌడ్



**మహబూబ్‌నగర్, జూలై 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వ్యవసాయానికి 3 గంటల కరెంట్ సరిపోతుందన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యలపై తెలంగాణ రైతాంగం మండిపడుతోంది. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు రైతు సభలు నిర్వహిస్తున్నారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో ఓబులాయపల్లి లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రైతు సభ నిర్వహించారు. ఈ రైతు వేదిక సాక్షిగా ఓ వృద్ధురాలు రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగింది. రేవంత్..! జాగ్రత్త..! రైతుల జోలికి వస్తే బడితె పూజ తప్పదు. 3 గంటల కరెంటంటే ఈ కర్రతో కొడుతా బిడ్డా అని రేవంత్ రెడ్డిని వృద్ధురాలు దేవమ్మ హెచ్చరించింది. వ్యవసాయా నికి 3 గంటల కరెంట్ సరిపోదని వృద్ధురాలు తేల్చిచెప్పింది. 3 గంటల కరెంట్ సరిపోతదన్న కాంగ్రెసోళ్లకు ఓటేయం అని చెప్పింది. అన్నదాతలను అవమానించిన కాంగ్రెస్ మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయిలు

## అమిత్ షా చేతుల మీదుగా డ్రగ్స్ ధ్వంసం

చేపట్టింది. అందులో ఎన్సీబీ హైదరాబాద్ యూనిట్ నుంచి 6,590 కేజీలు, ఇండోర్ యూనిట్ 822 కేజీలు, జమ్ము యూనిట్ 356 కేజీలు సీజ్ చేసినట్లు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అలాగే.. అసోం నుంచి 1,468 కేజీలు, ఛండీగఢ్ నుంచి 229 కేజీలు, గోవా నుంచి 25 కేజీలు, గుజరాత్ నుంచి 4,277 కేజీలు, జమ్ము కశ్మీర్ నుంచి 4,069 కేజీలు, మధ్యప్రదేశ్ నుంచి 1,03,884 కేజీలు, మహారాష్ట్ర నుంచి 159 కేజీలు, త్రిపుర నుంచి 1,803 కేజీలు, ఉత్తర ప్రదేశ్ నుంచి 4,049 కేజీల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుని నాశనం చేఏసినట్లు వెల్లడించింది. డ్రగ్స్ రహిత దేశంగా భారత్‌ను మలిచే క్రమంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్రం ఈ ఆపరేషన్ చేపట్టింది. జూన్ 1,2022 నుంచి జులై 15వ తేదీల మధ్య ఎన్సీబీ అన్ని యూనిట్లు, అన్ని రాష్ట్రాల యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్‌ల సమన్వయంతో రూ.9,580 కోట్ల విలువ చేసే 8,76,554 కేజీల డ్రగ్స్‌ను నాశనం చేశారు. ఇది నిర్దేశించుకున్న టార్గెట్ కంటే 11 రెట్లు ఎక్కువ కావడం గమనార్హం.

## వర్షాలతో సరుకు రవాణా బంద్

వివిధ పట్టణాలు, నగరాల్లో ఆగిపోయాయి. ఇవి ఢిల్లీ, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్‌లకు చేరుకోవాల్సి ఉంది. మరోవైపు తమిళనాడుకు రావాల్సిన 25,000కు పైగా ట్రక్కులు ఉత్తరాది రాష్ట్రాల్లో నిలిచిపోయినట్లు లారీ ఓనర్స్ ఫెడరేషన్–తమిళనాడు అధ్యక్షుడు తెలిపారు. పరిస్థితులు సాధారణ స్థితికి చేరిన తర్వాత, ప్రయాణానికి అనుకూలంగా మారిన తర్వాతే తమిళనాడు నుంచి లారీలు బయలుదేరుతాయని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా భారీ వర్షాల వల్ల వస్తువులను ఆర్డర్ పెట్టిన కంపెనీలు, ట్రక్ కంపెనీలతో పాటు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

## ఢిల్లీ ఆర్డినెన్స్‌పై సుప్రీంలో విచారణ

ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది. అయితే, ఢిల్లీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టు ధర్మాసనం సూచనలను వ్యతిరేకిస్తూ వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరఫున సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహత వాదనలు వినిపించారు. మరోవైపు డీఈఆర్సీ (ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్) విషయంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జీ), ముఖ్యమంత్రి కలిసి కూర్చుని డీఈఆర్సీ చైర్‌పర్సన్ పేరుపై నిర్ణయం తీసుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది

## తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు

అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. అలాగే ఉమ్మడి కరీంనగర్, వరంగల్, భువనగిరి, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి, హైదరాబాద్, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం మహబూబాబాద్‌లో అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. ఇక ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ అయ్యింది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, కొత్తగూడెం జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని, ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది హైదరాబాద్ వాతావరణ శాఖ.

## తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే గొప్ప పండుగ బోనాల ఉత్సవాలు

పలికారు. ఈ సందర్భంగా ఉమ్మడి దేవాలయాల కమిటీ చైర్మన్ ఆలే భాస్కర్‌రాజ్ మంత్రికి త్రిశూలాన్ని అందజేశారు. ఉప్పుగూడలో తల్వార్ టిల్లు యాదవ్ ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపును మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను తెలంగాణ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర పండుగగా ప్రకటించారని చెప్పారు. బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించడం, తొట్టెల ఊరేగింపు, ఫలహారం బండ్ల ఊరేగింపుతో నగరంలోని పలు ప్రాంతాలలో సందడిగా మారుతుందని వివరించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసిందని చెప్పారు. ప్రజలు పండుగలను గొప్పగా, సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రికి టిల్లు యాదవ్ తల్వార్‌ను బహూకరించారు.

## సుప్రీంలో సీనియర్ హోదా

న్యాయవాదులను సీనియర్ న్యాయవాదులుగా నియమించడానికి హైకోర్టులు, సుప్రీంకోర్టు అనుసరించిన ఇంటర్వ్యూ ప్రమాణాలను కోర్టు సమర్థించింది, సీనియర్ న్యాయవాదుల కేటాయింపునకు సంబంధించి వ్యవహారాలను.. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించే కమిటీ పర్యవేక్షిస్తుందని, ఇందులో ఇద్దరు సీనియర్ జడ్జిలతో పాటు అటార్నీ జనరల్, అలాగే చైర్‌పర్సన్.. సభ్యులుగానీ నామినేట్ చేసే ఓ బార్ మెంబర్ సైతం సభ్యులుగా ఉంటారని తెలిపింది. అసాధారణమైన సందర్భాల్లో మాత్రమే రహస్య బ్యాలెట్ ఓటింగ్‌ను ఆశ్రయించాలని కొత్త మార్గదర్శకాలు నిర్దేశించాయి. 45 ఏళ్లు నిండి ఉండాలి, కనీసం పదేళ్లు అడ్వొకేట్‌గా ప్రాక్టీస్ చేస్తూ ఉండాలి, కనీసం 5 ఆర్టికల్స్ వేర్వేరు పబ్లికేషన్లలో ప్రచురితం కావాలి, ప్రచురణల సంఖ్యకు ఇచ్చిన పాయింట్లను 15 మార్కుల నుండి 5కి తగ్గించింది, కేసును వాదించి గెలవాలి, జడ్జిమెంట్ రావాలి, న్యాయ కళాశాలల్లో బోధించిన అనుభవం పరిగణనలోకి తీసుకుంటారు, తీర్పుల కోసం ఇచ్చిన పాయింట్ల సంఖ్యను గతంలో 40 నుండి 50 పాయింట్లకు పెంచారు.

# 24 గంటల కరెంట్‌పై ఆగని సవాళ్లు

(మొదటి పేజీ తరువాయి)

చూపించారు. ఆ వార్తలోని వివరాలను విలేకరులకు చదివి వినిపించారు. లాగ్‌బుక్‌పై జర్నలిస్టులు ప్రశ్నిస్తే సీఎండీ మాట దాటవేశారని, పంటలు ఎండిపోవడం లేదంటూ సీఎండీ ప్రభాకర్ రావు అన్నారని రేవంత్ ప్రస్తావించారు. వ్యవసాయానికి అవసరమైన మేరకే విద్యుత్ ఇస్తున్నామని, సింగిల్ ఫేజ్ కరెంట్ ఇస్తున్నామని, అవసరమైన చోట మాత్రమే 3 ఫేజ్ కరెంట్ ఇస్తున్నామని స్వయంగా సీఎండీనే చెప్పారంటూ బీఆర్ఎస్‌పై ఎదురుదాడికి దిగారు. వ్యవసాయానికి సింగిల్ ఫేజ్ మోటార్లు ఉండవని, 3 ఫేజ్‌ల మోటార్లు ఉంటాయని రేవంత్ అన్నారు. దీనినిబట్టి చాలా స్పష్టంగా వ్యవసాయానికి అవసరమైన మేరకే విద్యుత్‌ని ఇస్తున్నట్టు సీఎండీ ప్రభాకర్ రావే చెప్పారు కదా అని మండిపడ్డారు. అమెరికాలో, తెలంగాణలో తాను ప్రస్తావించింది ఈ విషయాలేనని రేవంత్ అన్నారు. 24గంటలపాటు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం.. 20 వేల మిలియన్ యూనిట్లు అంటే 2 వేల కోట్ల యూనిట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఇంత విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సంవత్సరానికి రూ.16,500 కోట్ల ఖర్చు చూపిస్తోంది. కానీ 24 గంటలు ఇవ్వకుండా 8 నుంచి 11 గంటలే ఇస్తున్నారు. ఒక్కొక్క దగ్గర ఒక్కో విధంగా విద్యుత్ ఇస్తున్నారు. ఆ లెక్కల రూ.8 వేల కోట్ల చిల్లర మాత్రమే విద్యుత్ కొనుగోలుకు ఖర్చవుతుంది. ప్రతి సంవత్సరం రూ.16 వేల కోట్లు ప్రభుత్వం ఖర్చులు చూపింది. మరి దాదాపు రూ.8 వేల కోట్లు ఎక్కడికి పోతున్నాయని రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 24 గంటల పేరిట ఖర్చు చూపిస్తున్నారు. కానీ ఇవ్వడం లేదు. మరి రూ.8 వేల కోట్లు ఎక్కడికిపోతున్నాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. రేవంత్ రెడ్డిని తిట్టకుండా వారికి తెల్లారడం లేదు.. చీకటవడం లేదంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. తాము 24 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నామని, కాంగ్రెస్ వాళ్లు వస్తే అది రద్దవుతుందని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి నిరసన తెలపమని, ఆ తర్వాత రైతు వేదికల్లో చర్చ పెట్టాలంటూ బీఆర్ఎస్ వాళ్లు బరితెగించారని రేవంత్ అన్నారు. 3 గంటల కరెంట్ కావాలా? 3 పంటలు కావాలా? అని చర్చించమంటూ పార్టీ రాష్ట్రస్థాయి కార్యక్రమానికి పిలుపునిచ్చిందని విమర్శించారు. ఇన్నాళ్లూ 24 గంటల విద్యుత్ ఇస్తున్నామంటూ బుకాయిస్తూ వచ్చారని, అందుకే ఈ మీడియా సమావేశంలో రెండు ప్రధానాంశాలను వెల్లడిస్తున్నానని వివరణ ఇచ్చారు. 24 గంటల ఉచిత విద్యుత్ వ్యవసాయానికి ఇవ్వాలంటే 3 ఫేజ్ కరెంట్ ఇవ్వాలన్నారు. ఇక రెండవది.. తెలంగాణలో విద్యుత్ కొరత తీర్చడానికి కొత్తగా థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేయడం ద్వారా శాశ్వతంగా సమస్యను పరిష్కరిస్తామని కేసీఆర్ శాసన సభలో పెద్ద ఎత్తున ఉపన్యాసాలు ఇచ్చి ప్రజల్ని రంజింపజేశారని మండిపడ్డారు. 24 గంటల విద్యుత్‌పై, బీఆర్ఎస్ అవినీతిపై ప్రజల్లో చర్చ కొనసాగుతోందని హెచ్చరించారు. 24 గంటల విద్యుత్ పై చర్చ కోసం సిద్దిపేట, సిరిసిల్ల, చింతమడక, గజ్వేల్, మంత్రి జగదీశ్వర్ రెడ్డి సొంత గ్రామం అయినా సరే ఎక్కడికైనా తాను రావడానికి రెడీగా ఉన్నానని అన్నారు. విద్యుత్ కొనుగోలు పేరుతో పదే పదే ప్రజలను దోచుకుంటున్నారని ఆక్షేపించారు. దొంగ లెక్కలు చూపించి రూ.8 నుంచి రూ.9 వేల కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. దీని మీద విచారణ చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? అని నిలదీశారు. రాష్ట్రంలో కేవలం 8 నుంచి 12 గంటల త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా అవుతోందని అన్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంటు అంశాన్ని ప్రజల సెంటిమెంట్‌గా మారుస్తూ స్వార్థం కోసం సీఎం కేసీఆర్ వాడుకోవద్దని తానా సభల్లో తాను చెప్పినట్లుగా రేవంత్ రెడ్డి వెల్లడించారు. అక్కడ చేసిన వ్యాఖ్యలను తప్పుడుగా ప్రచారం చేసి అనవసరంగా రాద్దాంతం చేస్తున్నారని ఆక్షేపించారు. ఉచిత కరెంట్ అనేది పేటెంట్ కాంగ్రెస్ పార్టీది అయితే, అసలు కాంగ్రెస్ పార్టీనే కరెంటు ఇవ్వలేదన్నట్లుగా మాట్లాడడం కరెక్టు కాదని రేవంత్ రెడ్డి అన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నిరసలు

(మొదటి పేజీ తరువాయి)

విధానం' పేరుతో పది రోజులపాటు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే ఉచిత విద్యుత్తు రద్దు అవుతుందన్న విషయాన్ని ప్రజలకు తెలియజేస్తున్నారు. ప్రతి రైతు వేదిక వద్ద కనీసం వెయ్యిమంది రైతులకు తగ్గకుండా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఒకప్పుడు కరెంటు కష్టాలకు కారణమే కాంగ్రెస్ అని,పంచాయతీరాజ్ శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. అసమర్థ, దుష్ట పాలన వల్ల రైతులు అరిగోస పడ్డారు. అందుకే ఆ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారని అయినా బుద్ధిరాలేదన్నారు. రేవంత్ రెడ్డి సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. వ్యవసాయానికి కేవలం 3 గంటల కరెంటు చాలట. వ్యవసాయం గురించి తెలిసినోడు మాట్లాడే మాటలేనా? అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలతో రైతులు నవ్వుకుంటున్నారు. నవ్వులపాలైన ఆ పార్టీని పాతాళంలో పాతి పెట్టాలని మంత్రి ఎర్రబెల్లి పిలుపునిచ్చారు. రైతులకు ఉచిత కరెంట్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ, జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, పాలకుర్తి మండలం, ముత్తారం, పాలకుర్తి రైతు వేదికల వద్ద రైతులతో కలిసి నిర్వహించిన సమావేశాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కాంగ్రెస్ వ్యాఖ్యలపై కన్నెర్ర చేశారు. కాంగ్రెస్ పార్టీ మూర్ఖంగా మాట్లాడుతున్నది. తప్పుడు ప్రచారాలు చేస్తున్నది. ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నదని మండిపడ్డారు. దున్నపోతు ఈనింది అంటే.. దొడ్లో కట్టేయమన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిన పాపం కాంగ్రెస్ పార్టీదేనని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో కాలిపోయే మోటార్లు, స్టాటర్లు, ఎండిపోయిన పైర్లు అసెంబ్లీలో ప్రదర్శించి, అల్లరి చేసే పరిస్థితి నాడు ఉండేది. వాటితోనే అసెంబ్లీ దద్దరిల్లేది. వ్యవసాయం దండుగ అనేదని అన్నారు. ఎరువులు, విత్తనాల కొరత, నకిలీలు, సాగునీరు లేక, కరెంట్ రాక అంతా ఆగమాగం ఉండేది. రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుర్మార్గ పాలన అనాడు సాగింది. ఎండాకాలంలో గ్రామాలకు రావాలంటేనే ప్రజాప్రతినిధులు భయపడేవారు అని ఆనాటి పరిస్థితులను మంత్రి రైతులకు వివరించారు.అందుకే 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడారని తెలిపారు.కాగా, పోరాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగ చేశారన్నారు.

# రైతుల జోలికి వస్తే ఖబర్దార్

(మొదటి పేజీ తరువాయి)

మాకొద్దు.. బీఆర్ఎస్‌కే ఓటేస్తాం అని దేవమ్మ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎకరానికి 3 గంటలు కరెంటు చాలంటూ, వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు నాయుడికి రేవంత్‌రెడ్డి అసలైన వారసుడిగా మారారని విమర్శించారు. రేవంత్ ఎంఎల్ఎగా ఉన్నప్పుడు ఉచిత కరెంటు ఉత్త కరెంటు అనలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ లేదు, ఎవరైనా చనిపోతే స్నానాలు చేద్దామంటే కూడా నీళ్లు ఉండటం లేదని నాడు ఎంఎల్ఎగా ఉండి రేవంత్ రెడ్డి మాట్లాడారని, పార్టీ మారంగనే మాట మార్చిండని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు బాగుందా బిఆర్ఎస్ పాలనలో కరెంటు బాగుందా..? తెలంగాణ సమాజం ఆలోచించాలని కోరారు. రైతులకు 3 గంటలు కరెంటు కావాలో.. 24 గంటలు కావాలో తెలియదా..? అని నిలదీశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 24 గంటల కరెంటు ఇస్తున్నారా..? అని ప్రశ్నించారు. మొదటి నుంచి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా ఉందని మండిపడ్డారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో ముందుకు పోతోందని పేర్కొన్నారు. ప్రాజెక్టులు అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేసి, భూ సేకరణ జరగకుండా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని తెలంగాణ ఖ్యాతిని దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ మోడల్ కావాలని మహారాష్ట్ర ప్రజలు అంటున్నారని చెప్పారు. కరెంట్ కోసం నాడు కళ్లల్ల వత్తులు వేసుకొని చూడాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ వాళ్లు అధికారంలో ఉంటే తెలుగుదేశం వాళు ,, తెలుగుదేశం వాళ్లు అధికారంలో ఉంటే కాంగ్రెస్ వాళ్లు కందెనలు పట్టుకొని అసెంబ్లీకి వచ్చేవారని, ఖాళీ కుండలతో, ఎండిపోయిన పంటలతో అసెంబ్లీకి వచ్చేవారని గుర్తు చేశారు. తొమ్మిదేళ్ల ఎన్నడైనా ప్రతిపక్షాలు ఈ విషయంపై మాట్లాడాయా..? అని నిలదీశారు. పులిచింతలకు పురుడు పోసింది, పోలవరానికి ముగ్గు పోసింది కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణకు నీళ్లు లేకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ అని, నల్లగొండ ఫ్లోరైడ్ భూతానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆచరిస్తే దేశం అనుసరిస్తది అనే విధంగా సిఎం అభివృద్ధి చేశారని అన్నారు.

# దమ్ముంటే రుణమాఫీ అమలు చేయండి

## సిఎం కెసిఆర్‌కు షర్మిల సవాల్



**హైదరాబాద్, జూలై 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మాట మీద నిలబడే దమ్ము కేసీఆర్ కు ఉంటే, తక్షణం 31లక్షల మంది రైతులకు లక్ష లోపు రుణాలు మాఫీ చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. తెలంగాణలో రైతు రుణమాఫీపై వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. రైతు రుణమాఫీపై దొర గారిది పూటకో మాట, రోజుకో వేషం అని సీఎం కేసీఆర్ పై సెటైర్లు వేశారు. నమ్మి ఓటేస్తే రుణమాఫీ పథకానికే పంగనామాలు పెట్టి, రైతులకు ఎగనామం పెట్టిన మోసగాడు కేసీఆర్ అంటూ మండిపడ్డారు. అన్నం పెట్టే రైతన్నకు 'డీ ఫాల్టర్' ముద్ర వేసిన పాపం కేసీఆర్ దే అన్నారు. లక్ష మాఫీకి 4 ఏళ్లుగా లక్ష మాటలు చెప్పిండే తప్ప లక్ష్యం మాత్రం నెరవేర్చలే అని షర్మిల అన్నారు. ఆరు నూరైనా సరే మాట ఇస్తే తల నరుక్కుంటం అంటూ రుణమాఫీపై చేసిన వాగ్దానాలు బూడిదలో పోసిన పన్నీరు అయ్యాయన్నారు. 4 ఏళ్లు గడిచినా దొర గడప దాటలే. రైతులకు రుణాలు మాఫీ కాలేదన్నారు. బూటకపు హామీని నమ్మి కేసీఆర్ కు ఓటేసిన పాపానికి అన్నదాతలు బ్యాంకుల దగ్గర దోషిలా నిలబడ్డారని, నోటీసుల మీద నోటీసులు అందుకుంటున్నారని ఆరోపించారు. అన్నం పెట్టే రైతన్నకు 'డీ ఫాల్టర్' అనే ముద్ర వేసిన పాపం కేసీఆర్ కే దక్కిందన్నారు. రుణాలు చెల్లించాలని బ్యాంకర్లు రైతుల ఇండ్ల మీద పడుతున్నారని గుర్తుచేశారు. ల÷తులు రుణమాఫీ చేయాలని కోరితే, సీఎం కేసీఆర్ 6 వేల కోట్లకే 60 కష్టాలు చెబుతున్నారని.. అయితే కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్షకోట్లు ఎక్కడివి? అని షర్మిల ప్రశ్నించారు. రైతు బంధు పైసలను రుణాల బాకీ వడ్డీల కింద జమ చేసుకుంటున్నా, రైతుల 20 లక్షల అకౌంట్లను ఫ్రీజ్ చేసినా కేసీఆర్ కు కనీసం చీమ కుట్టినట్లైనా లేదని ఆరోపించారు. రైతుల కోసం డబ్బులుండవు కానీ కమిషన్ల కోసం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్ల నిధులు మాత్రం సమకూరుతాయంటూ సీఎం కేసీఆర్ పై షర్మిల సెటైర్లు వేశారు. రాష్ట్రం కోసం రూ.5 కోట్ల కోట్లు అప్పు తెచ్చినం అంటున్నారు. అప్పు తెచ్చిన 5 లక్షల కోట్లు ఎక్కడ పోయినయ్ ?. మీ విలాసాలకు, కొత్త భవనాలకు వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్ ను ప్రశ్నించారు. ప్రభుత్వం 35 వేల ఎకరాలు అమ్మింది, మరి ఆ సొమ్ము ఎక్కడికి పోయింది. కరోనా కష్టకాలంలోనూ బీఆర్ఎస్ పార్టీ అకౌంట్లో 12 వందల కోట్లు ఎలా వచ్చాయని నిలదీశారు. ప్రజల కోసం డబ్బులుండవు గానీ, దేశ రాజకీయాలకు ఫండింగ్ చేసేంత సొమ్ము కేసీఆర్ దగ్గర ఉంటుందని ఎద్దేవా చేశారు. దీన్నే బంగారు తెలంగాణ అంటారని చెప్పారు. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో గుంజుకోవడమే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అంటూ బీఆర్ఎస్ పార్టీ కొత్త నినాదంపై షర్మిల కామెంట్ చేశారు.

## శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి వరదనీరు రాక

**నిజామాబాద్, జూలై 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి పది రోజుల్లో పది టీఎంసీ నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 30 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇందులో మూడు టీఎంసీలు కాళేశ్వరం జలాలు ఉండగా మిగిలినవి గోదావరి పరివాహక ప్రాంతం నుంచి వస్తున్న వరదగా నీటిపారుదల శాఖ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పోచంపాడు ప్రాజెక్టుకు ఎగువ నుంచి 23 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. ముప్కాల్ పంప్ హౌస్ నుంచి 4300 క్యూసెక్కుల కాళేశ్వరం జలాలను ఎత్తిపోస్తున్నారు.

## జిల్లా కేంద్రాల్లోనూ జనరల్ బస్ పాస్

- పల్లె వెలుగు బస్సుల్లో అమలు
- కరీంనగర్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, నల్లగొండ టౌన్లకు వర్తింపు

**హైదరాబాద్, జూలై 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రయాణికుల ఆర్థిక భారం తగ్గించేందుకు టీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా పల్లె వెలుగు టౌన్ బస్ పాస్‌కు శ్రీకారం చుట్టింది. మొదటగా కరీంనగర్, మహబూబ్ నగర్, నిజామాబాద్, నల్లగొండ జిల్లా కేంద్రాల్లో తిరిగే ప్లలె వెలుగు బస్సుల్లో ఈ పాస్‌ను అమలు చేయాలని సంస్థ నిర్ణయించింది. ఈ టౌన్ పాస్‌తో ప్రయాణికులు కరీంనగర్, మహబూబ్ నగర్‌లో 10 కిలో మీటర్లు, నిజామాబాద్, నల్లగొండలో 5 కిలోమీటర్ల పరిధిలో అపరిమిత ప్రయాణం చేయొచ్చు. 10 కిలోమీటర్ల పరిధికి నెలకు రూ.800, 5 కిలోమీటర్ల పరిధికి రూ.500గా పల్లె వెలుగు టౌన్ బస్ పాస్ ధరను సంస్థ ఖరారు చేసింది. ఇప్పటికే హైదరాబాద్, వరంగల్ నగరాల్లో జనరల్ బస్ పాస్ అందుబాటులో ఉంది. ఆ బస్ పాస్‌ను జిల్లా కేంద్రాల్లోనూ అమలు చేయాలని ప్రయాణికుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు కొత్తగా ప్లలెవెలుగు టౌన్ బస్ పాస్‌ను సంస్థ తెచ్చింది. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం పల్లె వెలుగు టౌన్ బస్ పాస్ పోస్టర్లను సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ఆవిష్కరించారు. ఈ కొత్త టౌన్ పాస్ ఈ నెల 18 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రాల్లో ఉద్యోగులు, చిరువ్యాపారులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. వారి ఆర్థిక భారం తగ్గించేందుకు ప్లలె వెలుగు టౌన్ బస్ పాస్‌ను టీఎస్ఆర్టీసీ యాజమాన్యం అందుబాటు లోకి తీసుకువచ్చింది. మొదటగా కరీంనగర్, మహబూబ్ నగర్, నిజామాబాద్, నల్లగొండ జిల్లా కేంద్రాల్లో ఈ పాస్‌ను అమలు చేస్తున్నాం. ప్రయాణికుల ఫీడ్ బ్యాక్‌ను బట్టి మరిన్ని ప్రాంతాలకు ప్లలె వెలుగు టౌన్ బస్ పాస్‌ను విస్తరిస్తాం. వాస్తవానికి 10 కిలోమీటర్ల పరిధికి రూ.1200, 5 కిలోమీటర్ల పరిధికి రూ.800 ధర ఉండగా.. ప్రయాణికులకు ఆర్థిక భారం తగ్గించాలని ఆ బస్ పాస్‌లకు సంస్థ రాయితీ కల్పించింది. 10 కిలోమీటర్ల పరిధికి రూ.800, 5 కిలో మీటర్ల పరిధికి రూ.500గా పాస్ ధరను నిర్ణయించింది. కొత్తగా తీసుకువచ్చిన ఈ పాస్‌ను హైదరాబాద్, వరంగల్‌లో మాదిరిగానే ప్రయాణికులు ఆదరించి.. సంస్థను ప్రోత్సహించాలి అని ఎండీ వీసీ సజ్జనర్ కోరారు. ఈ బస్ పాస్‌కు సంబంధించిన పూర్తి వివరాలకు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, పురుషోత్తం, వినోద్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్లో ఫుడ్ పాయిజన్

### ఆస్పత్రిలో 32మంది విద్యార్థుల చేరిక.. నలుగురి పరిస్థితి విషమం

**హనుమకొండ, జూలై 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కాజీపేట మండలం, భట్టుపల్లి ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్లో ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. ఆదివారం రాత్రి భోజనం చేసిన తర్వాత 32మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఫాదర్ కొలంబో ఆసుపత్రిలో 16 మంది, జయ ఆసుపత్రిలో 16 మంది చికిత్స పొందుతున్నారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సగానికిపైగా విద్యార్థులు హాస్టల్‌ను ఖాళీ చేశారు. అయితే ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ యాజమాన్యం దీనిపై నోరుమెదపడంలేదు. మీడియాను కాలేజీ లోపలకు రానీయకుండా గేట్లు మూసివేశారు. అసలు కాలేజీ లోపల ఏం జరుగుతుందో అర్థంకావడంలేదు. వంటగదిలో అపరిశుభ్రవాతావరణం, పాడైన చికెన్ తెచ్చి వండిపెట్టడంవలనే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు సమాచారం.

## రాహుల్‌ను విమర్శించే స్థాయా మీది

### మంత్రి కెటిఆర్‌పై మండిపడ్డ పొంగులేటి

**హైదరాబాద్, జూలై 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీపై మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు అర్థరహితమని ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీపై కేటీఆర్ వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. రాహుల్ గాంధీ పై విమర్శలు చేసే స్థాయి కేటీఆర్‌కు లేదన్నారు. రాహుల్ గాంధీని అనే ముందు .. కేటీఆర్‌కు వ్యవసాయం గురించి ఏం తెలుసో చెప్పాలన్నారు. ఒక వేలు రాహుల్ గాంధీ వైపు చూపిస్తే .. నాలుగు వేళ్లు మీ వైపు చూపుతున్నాయని తెలుసుకోవాలని పొంగులేటి హితవు పలికారు. రాహుల్ గాంధీపై కేటీఆర్ విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయని పొంగులేటి అన్నారు. రాహుల్ గాంధీకి అపారమైన విషయ పరిజ్ఞానం ఉందని.. భారత్ జోడో పాదయాత్రలో భాగంగా దేశంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకున్నారన్నారు. మీ ఫామ్ హౌస్‌లో క్యాప్సికమ్ పంటకు కోట్లు సంపాదించామని చెప్పిన మీరు.. మరి రాష్ట్రంలో రైతులకు ఆ ఫార్ములా ఏంటనేది ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. రాహుల్ పై విమర్శలు చేసే కేటీఆర్ ఏనాడైనా పాదయాత్ర చేశాడా? అని నిలదీశారు. మీకు అధికారం .. మంత్రి పదవి సోనియా గాంధీ పెట్టిన భిక్ష అని పొంగులేటి అన్నారు.సీఎం కేసీఆర్ ఓ మాయల మరాఠీ అని పొంగులేటి విమర్శించారు. ఉచిత విద్యుత్‌కు సంబంధించిన పేటెంట్ రైట్ కేవలం కాంగ్రెస్‌కే ఉందన్నారు. విద్యుత్‌పై బీఆర్ఎస్ మాటలను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. వైఎస్ హయాంలో ఉచిత విద్యుత్ ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందన్నారు.

**IndoStar Home Finance Private Limited** INDOSTAR

Regd. Office: - Unit No. 305, 3rd Floor, Wing 2/E, Corporate Avenue, Andheri- Ghatkopar Link Road, Chakala, Andheri (East), Mumbai – 400093

CIN : U65990MH2016PTC271587 Tel: +91 22 45107701

Email: contact@indostarhfc.com; Website: www.indostarhfc.com

**నోటీసు**

పేరా 93 మాస్టర్ ఆదేశాలు - నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ - హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (రిజర్వ్‌బ్యాంక్) ఆదేశాలు, 2021 ప్రకారం, ఇందుమూలముగా తెలియచేయుట యేమనగా మా కంపెనీ ఆఫీసు ప్రస్తుతం సర్వే నెం.10, పోతిరెడ్డిపల్లె గ్రామం, సంగారెడ్డి మండలం, సంగారెడ్డి జిల్లా తెలంగాణ, దగ్గర పనిచేయుచున్నది. ఈ ఆఫీసు **15వ తేది అక్టోబర్ 2023**న, వ్యాపార వేళలు ముగిసే సమయం నుంచి మూసివేయబడును. కార్యకలాపాలు ఇక నుంచి దగ్గర ఉన్న మా బ్రాంచి ఇం. నెం. 10-14/2, ప్లాట్ నెం. 11, 4వ అంతస్తు, పోతిరెడ్డి గ్రామం, సంగారెడ్డి, గ్రామం, తెలంగాణ-502001కు మార్చబడును. మీకు యేవిధమైన సహాయము కావలసినచో, మీరు పైన పేర్కొనబడిన మార్చిన అడ్రసులో విచారించవచ్చును లేక ఇ-మెయిల్ ద్వారా **contact@indostarhfc.com** కు సంప్రదించవచ్చును.

ఈ నోటీసును కంపెనీ వెబ్‌సైట్ **(www.indostarhfc.com)** లో కూడ చూడవచ్చును.

ఇండోస్టార్ హెూమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున,
సం/-
నిధి నదాని,
కంపెనీ సెక్రటరీ

తేది: 17-07-2023

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# ఉచితంగా 24 గంటల కరెంట్.. రేవంత్ ఉచ్చులో బిఆర్ఎస్!

ఉచిత కరెంటు విషయమై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఇప్పుడు తెలంగాణ రాజకీయం ఒక్కసారిగా మారిపోయింది. తెలంగాణ యావత్తూ ఇప్పుడు కాంగ్రెస్ వైపు చూసేలా చేసింది. ఇక్కడ రెండు విషయాలు గమనించాలి. ఒకటి ఉచిత విద్యుత్ అయితే...అది ఎన్ని గంటలు ఇస్తున్నారన్నది కూడా ముఖ్యమే. ఈ రెండు విషయాల్లో ఇప్పుడు మళ్లీచర్చ సాగుతోంది. కాంగ్రెస్ నేత రేవంత్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించాలని చూసి అధికార బిఆర్ఎస్ బొక్కబోర్లా పడింది. ధర్నాలు చేయడం, దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం వంటివి చేసింది. ఎందుకంటే ఉచిత విద్యుత్ ఇస్తున్న మాట వాస్తవమే అయినా..అది ఎన్ని గంటలు ఇస్తున్నారన్నది ఇక్కడ గమనించాలి. అలాగే ఉచిత విద్యుత్ అన్నది దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పెటెంట్. ఆయన ఉమ్మడి ఎపిలో ఇస్తానని ప్రకటించి అమలు చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు దానినే కొనసాగిస్తున్నారు. అయితే తెలంగాణలో ఎన్ని గంటలు ఎప్పుడు వస్తుందన్నది రైతులను అడిగితే చెబుతారు. వ్యవసాయానికే కాదు.. గృహావసరాలకు కూడా నిరంతర విద్యుత్ అందడం లేదు. ఒకప్పుడు కరెంట్ కోతలకు వేళాపాల ఉండేది. ఇప్పుడు వేళాపాల లేకుండా విద్యుత్ కోతలు అమలవుతున్నాయి. ఇది కాదనలేని సత్యం. అలాగే నిరతంర విద్యుత్ కూడా ఇస్తున్న మాటను కాదనలేం. గతంలో లాగా కోతలతో సతమతమయ్యే పరిస్థితులు లేవు. అయితే ఇక్కడ గమనించాల్సింది..వ్యవసాయినికి ఎన్ని గంటలు విద్యుత్ వస్తున్నదన్నదే సమస్య. గ్రామాలకు వెళ్లి చూస్తే ఇది అర్థం అవుతుంది. ఇక నగరాల్లోనూ చెప్పా పెట్టకుండా కరెంట్ కట్ చేస్తున్నారు. ఇదే విషయాన్ని ప్రజలు బహిరంగంగానే అంగీకరిస్తున్నారు. అయితే బిఆర్ఎస్‌లో ఇప్పుడు అందరూ గోబెల్స్ ప్రచారంలో ఆరితేరారు. పదేపదే అబద్దాన్ని కూడా నిజంగా మాట్లాడగలిగేలా తయారయ్యారు. రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ విషయంలో నోరు జారినా వాస్తవాలే మాట్లాడారు. దీనిపై ధర్నాలు చేశారు. ఇప్పుడు పదిరోజుల పాటు రైతుల సమావేశాలు ఏర్పాటు చేయబోతున్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలని కెటిఆర్ ఆదేశించారు. ఇది కూడా ఫలించే ప్రయత్నం కాదని బిఆర్ఎస్ గుర్తించాలి. తెలంగాణలో బీజేపీ బలహీనపడి కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటోందన్న అభిప్రాయం బలంగా వ్యాప్తిస్తుండటంతో ఆందోళన చెందుతున్న భారత రాష్ట్ర సమితికి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వరంగా లభించాయి. కేసీఆర్ ఆదేశాలతో బీఆర్ఎస్ మంత్రులు, శాసన సభ్యులు,నాయకులు విజృంభించారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా రైతులను రెచ్చగొట్టడానికి ప్రయత్నించారు గానీ వారి ప్రయత్నాలు ఫలించలేదు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై అధికార పార్టీ స్పందన శృతి మించింది. ఎందుకంటే క్షేత్రస్థాయిలో అధికార పార్టీ తీరును రైతులు జీర్ణించుకోవడం లేదు. ఉచిత విద్యుత్ అనేది రాజకీయ పార్టీలకు ఇప్పుడు ఓట్లు రాల్చే కల్పవృక్షం. దీనిపై జాగ్రత్తగా ఉండాల్సిందే.. రేవంత్ రెడ్డి ఓ రకంగా దీనిని చర్చనీయాంశంగా చేయడం వల్ల బిఆర్ఎస్ ఆత్మరక్షణలో పడిందనే చెప్పాలి. 2004కు ముందు ముఖ్యమంత్రిగా ఉచిత విద్యుత్‌ను వ్యతిరేకించిన చంద్రబాబు 2014లో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా దానిని కొనసాగించక తప్పలేదు. ఈ నేపథ్యంలో ఉచిత విద్యుత్ విధానాన్ని తొలగించే సాహసం ఎవరూ చేయడం లేదు. రైతులకు 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం వాస్తవంగా 11 గంటలకు మించి సరఫరా చేయడం లేదని సబ్ స్టేషన్లలోని లాగ్ బుక్‌ల ఆధారంగా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రుజువు చేయడంతో అధికార పార్టీ నాయకులకు గట్టిగా మాట్లాడే అవకాశం లేకుండా పోయింది. తెలంగాణలో పరిస్థితులు కాంగ్రెస్‌కు అనుకూలంగా మారుతున్నాయన్న అభిప్రాయం పెరుగుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారం అనూహ్యంగా బిఆర్ఎస్‌ను ఆత్మరక్షణలో పడేసిందనే చెప్పాలి. అయినా మేకపోతు గాంభీర్యంతో ధర్నాలు, ర్యాలీలు చేస్తూ కాంగ్రెస్ ఉచిత విద్యుత్‌కు వ్యతిరేకమనే ప్రచారం చేసే పనిలో బిఆర్ఎస్ పడింది. ఇది ఎంతమేరకు కలసి వస్తుందన్న రైతులే ఆలోచిస్తారు. నిన్న మొన్నటి వరకు అంశం ఏదైనా భారతీయ జనతా పార్టీపై ఒంటికాలిపై లేచిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై దృష్టి కేంద్రీకరించారు. తెలంగాణలో తన ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ మాత్రమే అని తేల్చేసుకున్నారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చేశానని, ఇక దేశానికి మరమ్మతులు చేస్తానంటూ పొరుగు రాష్ట్రాల్లో విస్తరించే పనిలో ఉన్న కేసీఆర్ తన తొమ్మిదేళ్ల పాలనలో ఉన్న లోపాలను వెదికి పట్టుకోవాలి. ప్రజల్లో ఉన్న ఆందోళనలను అర్థం చేసుకోవాలి. ప్రజల ఆశలకు అనుగుణంగా పాలన చేయాలి. ఉచిత కరెంట్, మిషన్ భగీరథలో లోపాలను సరిదిద్దుకోవాలి. 24 గంటల కరెంట్ వస్తుందా లేదా అన్నది తెలుసు కనుక దానిని సరిదిద్దుకోవాలి. అలాగేమంచినీళ్లు రాని గ్రామాలు ఇంకా అనేకం ఉన్నాయి. వాటి గురించి పట్టించుకోకుండా ఈ రెండు విషయాల్లో అద్భుతాలు సాధించామని చెప్పడం సరికాదు. మొత్తంగా ఉచిత విద్యుత్ వ్యవహారం అధికార-ప్రతిపక్ష పార్టీల మధ్య చిన్నపాటి యుద్దానికే దారితీసింది. రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు ధర్నాలు, విమర్శలు గుప్పిస్తున్నారు. నిజానికి ఉచిత విద్యుత్ ప్రతిపాదన, అమలు అన్నది వైఎస్‌తోనే ప్రారంభం అయ్యింది. ఉచిత విద్యుత్ ఇవ్వడం కుదరదని టిడిపిలో ఉండగా కేసీఆర్ చెప్పారని రేవంత్ చెప్పడం ద్వారా ఆనాటి సంగతులను గుర్తు చేశారు. 3500 సబ్ స్టేషన్లలో ఎక్కడ 24 గంటల కరెంట్ ఇచ్చినా మేము ఓట్లు అడగం అన్న రేవంత్ వ్యాకలకు సహజంగానే ప్రజలు స్పందిస్తున్నారు. మా ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లాగ్ బుక్‌లో వస్తున్న కరెంట్ నిరూపించారు. ప్రతి సబ్ స్టేషన్ దగ్గర గ్రామ సభలు పెడదాం, రచ్చబండ నిర్వహిద్దాం. రైతులతో చర్చ పెడదాం. ఏ సబ్ స్టేషన్‌లో 24 గంటల కరెంట్ వచ్చినా మేము ఓట్లు అడగం. రాకుంటే మీరు అడగొద్దు అని రేవంత్ సవాలు విసిరారు. దీనిపై కెటిఆర్ సమాధానం చెప్పాలి. బీఆర్ఎస్ 24 గంటల కరెంట్ ఇస్తున్నది వాస్తవం అయితే సవాల్ స్వీకరించాలి. అప్పుడే బిఆర్ఎస్ చేస్తున్న ఆందోళనలకు అర్థం ఉంటుంది. కేవలం రాజకీ లబ్ది కోసం చేసే ఆందోళనలను ప్రజలు గుర్తిస్తారు. సమయం వచ్చినప్పుడు సమాధానం చెబుతారని గుర్తించాలి.

## శ్రీశైలంలో పెరిగిన భక్తుల రద్దీ

**శ్రీశైలం, జూలై 17 (ఆర్ఎన్ఎ):** శివుడికి ప్రీతికరమైన సోమవారం రోజు అమావాస్య కలిసి రావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు శివాలయాలకు పోటెత్తారు. శ్రీశైలం దేవస్థానంలో తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీ నెలకొంది. మల్లన్న, భ్రమరాంబికా దేవిలను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాదికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చిత దర్శనానికి 6 గంటలు, అతి శీఘ్ర దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. భక్తులు స్వామి వారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో శ్రీశైలంలోని పురవీధులు కిటకిటలాడుతున్నాయి. శివ నామస్మరణతో శ్రీశైల గిరులు మార్మోగాయి.

# కష్టాల కొలిమిలో కౌలు రైతులు

### ○పంట వేసింది మొదలు నష్టాలే ○భూ హక్కులు లేకపోవడంతో తిప్పలు

**నిజామాబాద్, జూలై 17 (ఆర్ఎన్ఎ):** కౌలురైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర రంగాలకు చెందిన వారికి వ్యవసాయం చేసే ఆసక్తి లేకపోవడంతో పాటు సాగు కష్టాలను ఎదుర్కొనే పరిస్థితులు లేక తమ భూములను కౌలుకు ఇచ్చేస్తుంటారు. ప్రభుత్వం ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు విడతలుగా అందిస్తున్న రైతు బంధు సాయం పట్టాదారైన రైతుల ఖాతాల్లోనే జమ అవుతోంది. పంటను సాగు చేసిన కౌలు రైతు పేరు ఎక్కడా లేకుండా పోయింది. ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధులో కౌలు రైతు ఊసే లేకపోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. పంటలు సాగు చేసి ఎరువులు, కలుపు తీయాల్సిన పరిస్థితుల్లో పెట్టుబడి కోసం ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. బ్యాంకులు సైతం కౌలు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. గతంలో కౌలు రైతులకు రుణ అర్హత కల్గిన కార్డులను జారీ చేసేవారు. తెలంగాణ ప్రభుత్వం కొంత కాలంగా భూములన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేసింది. కొత్తగా జారీ చేసిన డిజిటల్ పాస్ పుస్తకాల్లో పట్టాదారు పేరు మినహా ఇతర కాలం ఎక్కడా లేదు. దీంతో కౌలు రైతులకు శాశ్వతంగా అడ్డుకట్టపడింది. పెరుగుతున్న పెట్టుబడులురోజురోజుకూ పంట పెట్టుబడులు పెరుగుతున్నాయి. సొంత భూములు లేక కౌలుపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులను ప్రభుత్వం గుర్తించడం లేదు. పంటసాగు పెట్టుబడి కోసం ప్రభుత్వం నుంచి సహకారం అందక, పండించిన పంట అధికారికంగా అమ్ముకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. భూ యజమానులకు మాత్రంముందుగానే చేతికి అందుతోంది. కష్టపడి పనిచేసే రైతులకు ఎక్కడా సహాయం అందడం లేదు. వ్యవసాయమే తప్ప ఇతర పని చేయలేని కౌలు రైతులు ఏడాదంతా కష్టపడి పండించిన పంట తీసుకున్న అప్పులు, వాటి వడ్డీకే సరిపోతోంది. కౌలు డబ్బులు కాకుండా రైతు కుటుంబ సభ్యుల కష్టం పోనూ ఎరువులు, విత్తనాలకు అధికంగా పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది.



ఈ వానాకాలం సీజన్‌లో అయినా కౌలు రైతులను గుర్తించి అర్హత కార్డులు ఇచ్చి ప్రభుత్వం బ్యాంకు రుణాలు అందించేలా చూడాలని కౌలు రైతులు కోరుతున్నారు. అమ్ముకోవడానికి సైతం తిప్పలుకౌలు రైతులకు పంట అమ్ముకోవడానికీ తిప్పలు తప్పడం లేదు. ప్రభుత్వం ప్రతీ సీజన్‌లో ఏ రైతు ఎంత విస్తీర్ణంలో ఏఏ పంటలు సాగు చేస్తున్నారు. అనే వివరాలను వ్యవసాయ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. అధికారులు సైతం పట్టా పాసు పుస్తకం ఉన్న రైతుల వివరాలను మాత్రమే ఆన్‌లైన్ చేస్తున్నారు. తమకు రైతుబంధు సాయం ఎక్కడ రాదో అన్న భయంతో పంట సాగు చేయకుండా పట్టా పాసు పుస్తకం ఉన్న భూ యజమానులు సైతం కౌలు రైతు పంటను తమపేరున నమోదు చేసుకుంటున్నారు. వివరాలు అన్ని భూ యజమాని పేరిట ఉండడంతో కౌలు రైతు పండించిన పంట విక్రయించే సమయానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. కౌలు రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలు, సీసీఐ కేంద్రాల వద్ద విక్రయించేటప్పుడు భూయజమాని వివరాలు ముందస్తుగా ఉండడంతో వారి ఖాతాల్లో పంట విక్రయానికి సంబంధించి సొమ్ము జమ అవుతోంది. తిరిగి వారి ఖాతాల్లో నుంచి తీసుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తోంది. దీంతో కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టం జరిగినా పరిహారం సైతం కౌలుకు ఇచ్చిన భూ యజమానికే వర్తిస్తుందని కౌలు రైతులు చెబుతున్నారు.

# మొక్కలతోనే మానవాళి మనుగడ

### ■ప్రజలకూ మొక్కలునాటే బాధ్యత ■నిరంతరంగా కార్యక్రమం సాగాలి : పద్మాదేవేందర్

**మెదక్,జూలై17(ఆర్ఎన్ఎ):** మానవాళి మనుగడకు మొక్కల పెంపకమే కీలకమని, సమాజంలోని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. మొక్కలు నాటడడంతో పాటు వాటి సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని, గతంలో ఏ ప్రభుత్వం మొక్కలు పెంపకంపై దృష్టి సారించ లేదన్నారు. హరితహారం కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు మొక్కలు తమ గృహాల్లో ఖాళీ స్థలాల్లో నాటుకోవాలని కోరారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు.మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. నాటిన ప్రతి మొక్కను ఏడాది పాటు సంరక్షించాల న్నారు. అందుకోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. మొక్కలను చంటి బిడ్డలా మాదిరిగా కాపాడుకోవా లన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. దీనిని నిరంతరంగా కొనసాగించేలా ప్రజల్లో చైతన్యం తీసుకుని వస్తామని అన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కార్యక్రమం



అవసరం లేదన్నారు.

ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారాన్ని ఉద్యమంలా సాగిస్తామని, ప్రజల్లో మంచి స్పందన వస్తోందని అన్నారు. ఇది సానుకూల పరిణామమని అన్నారు. గతం కన్నా ప్రస్తుతం చైతన్యం పెరిగిందని తనను కలసిన మీడియాతో అన్నారు. ప్రభుత్వం చేపట్టిన హరితహారంతో రానున్న రోజుల్లో తెలంగాణ పచ్చని హారంలా మారుతుందన్నారు. ప్రతి గ్రామానికి కేటాయించిన మొక్కలు లక్ష్యం చేరుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ హరితహారంలో పాల్గొని కనీసం రెండు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అలాగే వాటిని తమ సొంతబిడ్డల్లాగా సాకాలని అన్నారు. వంద శాతం మొక్కలను సంరక్షించిన గ్రామాలకు ప్రభుత్వం నుంచి నజరాన ప్రకటిస్తుందన్నారు. ప్రజల్లో వచ్చిన మార్పు కారణంగానే తెలంగాణకు హరితహారం కార్యక్రమం జోరందుకుం దన్నారు. పలు ప్రధాన రహదారుల్లో నగర పంచాయతీ అధికారులు, పారిశుధ్య కార్మికులు, మహిళల ఆధ్వర్యంలో మూడు రోజుల్లో వేలాదిగా మొక్కలు నాటారని అన్నారు. ఇండ్ల ముందు, ఇండ్లలోని ఖాళీ స్థలంలో విధిగా మొక్కలు నాటుకోవాలని మహిళలకు సూచించారు. పట్టణంతో పాటు గ్రామాల్లో మొక్కలను నాటేందుకు మొక్కలను అందుబాటులో ఉంచామని అన్నారు.

## కేదార్‌నాథ్ ఆలయ పరిసరాల్లో ఫోటోగ్రఫీ నిషేధం

### ఇటీవలి ఘటనలతో ఆదేశాలు ఇచ్చిన ఆలయ కమిటీ

**రుద్రప్రయాగ్, జూలై 17 (ఆర్ఎన్ఎ):** కేదార్‌నాథ్ ఆలయపరిసరాల్లో ఫోటోగ్రఫీని నిషేధించారు. తాజాగా బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ఈ విషయాన్ని ప్రకటించింది. కేదార్‌నాథ్ ఆలయ పరిసరాల్లో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీని నిషేధిస్తున్నట్లు కమిటీ తెలిపింది. ఆ వార్నింగ్‌కు చెందిన పోస్టర్లను ఆలయం వద్ద పోస్టు చేశారు. ఒకవేళ ఎవరైనా ఫోటోలు తీయడం కానీ, వీడియో రికార్డింగ్ కానీ చేస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

మొబైల్ ఫోన్లతో ఆలయ పరిసరాల్లోకి ఎవరూ ప్రవేశించరాదని, సీసీటీవీ కెమెరాల నిఘా ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. కేదార్‌నాథ్ ఆలయానికి వచ్చే భక్తులు వినమ్రంగా ఉండే దుస్తులు ధరించాలని, ఎందుకుంటే ఇటీవల కొన్ని అభ్యంతరకరమైన సంఘటనలు జరిగాయని, అందుకే కొత్త మార్గదర్శకాలు జారీ చేసినట్లు బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ అధ్యక్షుడు అజయ్ అజేంద్ర తెలిపారు. కొందరు భక్తుల ప్రవర్తన ఆమోదయోగ్యం లేదని ఆలయ కమిటీ అధ్యక్షుడు తెలిపారు. మార్గదర్శకాలను కఠినంగా అమలు చేసేందుకే వార్నింగ్ బోర్డులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ఆలయం వద్ద ఇటీవల ఓ అమ్మాయి తన బాయ్‌ఫ్రెండ్‌కు లవ్ ప్రపోజ్ చేసింది. ఆ వీడియో ఒకటి వైలర్ అయ్యింది. ఇంటర్నెట్‌లో దాని గురించి తీవ్ర చర్చ కూడా సాగింది.

ఈ విషయాన్ని తెలుసుకున్న తర్వాత తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ కమిటీ పేర్కొన్నది. వీడియోలు, రీల్స్‌పై దృష్టి పెట్టడం వల్ల మత పవిత్రత దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## ఆధ్యాత్మిక చింతన

### కర్కాటక సంక్రమణంతో దక్షిణాయన పుణ్యకాలం ప్రారంభం




ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం ప్రతి జనవరి 15 నుండి జూలై 15 వరకు ఉత్తరాయణం అని జూలై 16 నుండి జనవరి 14 వరకు ఉండే కాలాన్ని దక్షిణాయణం అని అంటారు.ఖగోళ శాస్త్ర పరంగా చూస్తే సూర్యుడి గమనంలో కలిగిన మార్పులే ఉత్తరాయణ, దక్షిణాయనాలు. 'అయనం' అంటే ప్రయాణం అని అర్థం. దక్షిణాయనం అంటే దక్షిణ దిశగా ప్రయాణం చేయడమనే అర్థం వస్తుంది. సూర్యుడు తూర్పు దిశలో ఉదయిస్తాడని మనకు తెలుసు. కానీ మనం సూర్యోదయాన్ని గమనిస్తే, అది సరిగ్గా తూర్పు దిశలో జరగదు. సూర్యుడు సరిగ్గా తూర్పు దిశ మధ్యలో ఉదయించేది సంవత్సరంలో 2 రోజులు మాత్రమే. మొదటిది సెప్టెంబరు 23, రెండవది మార్చి 21. మిగితా రోజులలో 6 నెలల కాలం కాస్త ఈశాన్యానికి దగ్గరగానూ, మరో 6 నెలల కాలం ఆగ్నేయానికి దగ్గరగానూ సూర్యోదయం జరుగుతుంది. సూర్యుడు ఈశాన్యానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'ఉత్తరాయనం' అని, ఆగ్నేయానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'దక్షిణాయనం' అని అంటారు. ఈ దక్షిణాయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణ దిశలో పయనిస్తాడు.ఆధ్యాత్మికంగా చెప్పుకోలవలసి వస్తే ఉత్తరాయణం దేవతలకు పగలు అయితే, దక్షిణాయనం దేవతలకు రాత్రి కాలం. ఈ కాలంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు. ఇటువంటి సమయంలో మనిషి ఎదుగుదలకు దైవశక్తి సహాయం బాగా అవసరం. అందుకే దేవతల శక్తిని ప్రేరేపించడనికి ఈ కాలంలో అనేక ఉపాసనలు చేస్తారు. అందువల్ల ఇది ఉపాసన కాలం కూడా అయ్యింది. సంవత్సరంలో ఉత్తారాయనానికి ఎంత విశిష్టత ఉందో, దక్షిణాయనానికి కూడా అంతే ఉంది. రెండు కాలపురుషుని అంతర్భాగాలే.

# కుప్పంలో పాగా వేసేందుకు యత్నాలు

### □పెద్దిరెడ్డి కనుసన్నల్లో కార్యక్రమాలు □ప్రజాగ్రహం లేకుండా చేసుకుంటేనే సాధ్యం

**చిత్తూరు, జూలై 17 (ఆర్ఎన్ఎ):** ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో కూడా పాగా వేయడం ఖాయమని జగన్ ప్రకటించారు. అక్కడ కార్యక్రమాలన్నీ మంత్రి పెద్దిరెడ్డి చక్కబెడుతు న్నారు. దీంతో చంద్రబాబు సొంతూరు వెళ్లినా అడుగడుగునా ఆటంకాలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అక్కడ బాబుకు వ్యతిరేక పరిస్థితిని కల్పించేందుకు నానా తంటాలు పడుతున్నారు. అయితే తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమై ప్రజలకు దూరంగా ఉంటున్న జగన్‌కు క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియడం లేదు. కుప్పం సంగతి దేవుడెరుగు.. వైఎస్ కుటుంబానికి కంచుకోటగా ఉంటున్న పులివెందుల లోనే ప్రభుత్వంపై ప్రజాగ్రహం తీవ్రస్థాయిలో ఉంది. ఇక్కడ ముందుగా పరిస్థితులు చక్కబెట్టుకోవాల్సి ఉంది. అలా అన్ని నియోజకవర్గాలపై దృష్టి సారించాలి. ప్రజలు ఆదరిస్తే కుప్పంలో కూడా పాగా వేయడం కష్టమేమీ

కాకపోవచ్చు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్, కక్షసాధింపు చర్యలకు దిగడంతో ప్రతిపక్షానికి చెందినవారు చెల్లాచెదురయ్యారు. పోలీసు కేసుల నుంచి తప్పించుకోవడమే వారికి ప్రధాన దినచర్యగా మారింది. దీంతో అధికార పార్టీ నాయకుల్లో బరితెగింపు ధోరణులు ప్రబలాయి. రాజకీయాల్లో



ఇంతవరకూ ఉపయోగించని భాషను వాడిన మంత్రులు, శాసన సభ్యులకు ముఖ్యమంత్రి దగ్గర ప్రోత్సాహం లభించడంతో ప్రతిపక్ష నాయకుడిని దూషించడంలో ఒకరితో ఒకరు పోటీ పడ్డారు. చంద్రబాబు ఇంటిపై దాడికి తెగబడిన జోగి రమేశ్‌ను మంత్రిని చేయడం ద్వారా జగన్మోహన్‌రెడ్డి తన నైజాన్ని మరోమారు చాటుకున్నారు. రాష్ట్రంలో అనాగరిక, అరాచక పరిస్థితులు ఏర్పడటాన్ని ప్రజలు గమనిస్తూ వచ్చారు. అదే సమయంలో రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకు కూడా కానరాకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పరాకాష్ఠకు చేరింది. నమ్మి అధికారం కట్టబెడితే జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా వ్యాపించింది. తాము అమలు చేస్తున్న సోషల్ ఇంజనీరింగే తమను ఆదుకుంటుందని అధికార పార్టీ నేతలు భావించారు గానీ అది కూడా వికటించింది. అధికారం అంతా కొద్దిమంది వ్యక్తుల వద్దే కేంద్రీకృతమైందని, దశాబ్దాలుగా తమకు అందుతున్న పథకాలకు నవరత్నాల పేరిట గండికొట్టారన్న విషయాన్ని ఆయా వర్గాల ప్రజలు గ్రహించారు. ఎక్కడికక్కడ అధికార జులుం పెరిగిపోవడంతో ప్రజల్లో అసహనం పేరుకుపోయింది. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలుకాకపోవడంతో ప్రజల్లో ఆగ్రహావేశాలు పొడచూపాయి. మొదటి రెండు సంవత్సరాలు ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి భయపడి నోరెత్తని ప్రజలు, ఇప్పుడు తమ వద్దకు వచ్చిన మంత్రులు, శాసనసభ్యులను ఎక్కడికక్కడ నిలదీయడం మొదలెట్టారు. అభివృద్ధి పనులు ఎక్కడ? అంటూ ప్రశ్నించడం మొదలైంది. ప్రభుత్వం విధిస్తున్న పన్నుల భారం మాటేమిటి?' అని నిలదీస్తున్నారు. అధికార పార్టీ నాయకులు ఈ పరిణామాలను ఊహించలేదు.

# బొల్లారంలో నేడు గ్రామస్థాయి అవగాహన సదస్సు

హాజరుకానున్న డాక్టర్ చెన్నమనేని వికాస్-దీప దంపతులు



**వేములవాడ, జులై 17: నేటి మన దేశమ్ ప్రతినిధి** వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలో మంగళవారం ఉదయం 9 గంటలకు ఆరె కమ్యూనిటీ హాల్ లోగ్రామ స్థాయి అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. దీనికి ముఖ్య అతిథిగా డాక్టర్ చెన్నమనేని వికాస్- దీప దంపతులు హాజరై, గ్రామీణ ప్రాంతాలలో కాలానుగుణంగా వచ్చే వ్యాధులు రాకుం డాతీసుకోవలసిన జాగ్రత్తలు, యువతకి నైపుణ్యంతో కూడిన విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంకి గ్రామ ప్రజలు తప్పని సరిగా హాజరై, విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయంను సందర్శించిన జూటూరూ కీర్తి రెడ్డి

**జూబ్లీహిల్స్ జూలై 17. (నేటి మనదేశమ్ ప్రతినిధి)**బోనాల పండుగ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ,శ్రీనగర్ కాలనీ,ఎర్రగడ్డ, రహమత్ నగర్ డివిజన్లో గల అమ్మవార్ల ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన



జూబ్లీహిల్స్ బిజెపి నాయకురాలు జూటూరూ కీర్తి రెడ్డి,ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అమ్మవారు తప్పకుండా తమ యందు ఉన్నారని తాను చేసే ప్రతి కార్యక్రమానికి అమ్మవారి ఆశీస్సులు ఉన్నందువలన అన్ని రకాలుగా ముందుకు కొనసాగుతూనని అన్నింట విజయాలు సాధిస్తున్నానని దానికి కారణం అమ్మవారు ఆశీస్సులు అని అన్నారు రహమత్ నగర్, వెంగళరావునగర్,టోలిచౌకి ఫిలింనగర్ ప్రాంతాలలో పలహార బండి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమం లో శ్రీధర్ రెడ్డి,హరీష్ యాదవ్,అల్లం సంగీత,నాగమణి, శాంతి కుమార్,మల్లీ గౌడ్,నవీన్, విజయ్ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ కట్ట మైసమ్మ తల్లి పలహారం బండి ఊరేగింపు-దాసరి అనీష్ రెడ్డి



**కూకట్ పల్లి, జూలై 17,(నేటి మనదేశమ్):** ఆహ్లాదకరమైన వాతావరణం, ప్రభుత్వ విస్తృత ఏర్పాట్ల మధ్య తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే రాష్ట్ర బోనాల పండగను బాలానగర్ ప్రజలు ఆదివారం ఆనందోత్సహాలు, భక్తిశ్రద్ధల మధ్య సంప్రయబద్ధంగా జరుపుకున్నారు. స్థానిక మహిళలు తెల్లవారు జాము నుంచే అమ్మవారి ఆలయాల వద్ద బారులు ఇది బోనాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. సాయి నగర్ నివాసితుడు దాసరి అనీష్ రెడ్డి అధ్వర్యంలో శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆషాఢమాస బోనాల జాతర అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో, ఉల్లాసంగా ఉత్సహంగా జరుపుకున్నారు. అనీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అన్నవారికి ప్రార్థించి ముక్కులు చెల్లించుకున్నానని తెలిపారు. సాయంత్రం ఫలహారబండి ఊరేగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పోతురాజు నృత్యాలు, శివశక్తుల పూనకాలు, డప్పు కళాకారుల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ......

**బెల్లంపల్లి జూలై 17 నేటిమనదేశమ్** బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం బెల్లంపల్లి మండలం పేర్కపల్లి గ్రామానికి చెందిన వరలక్ష్మి కి మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు అందచేసారు ..ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు అశోక్ గౌడ్ తదితరులున్నారు......



# రైతాంగాన్ని ఆదుకుంటున్న వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్



**కోరుట్ల, జూలై 17(నేటి మనదేశమ్ ప్రతినిధి)::** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత రైతులకు ఉచిత కరెంటు తోపాటు పెట్టుబడి కొరకు పదివేల రూపాయలు రైతు బీమా ప్రవేశపెట్టి ఆదుకుంటున్న వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అనిబీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్. కల్వకుంట్ల సంజయ్ అన్నారు.. నియోజకవర్గం లోనిఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద జరిగిన రైతు సదస్సులో ముఖ్య అతిథిగాబీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడుడాక్టర్. కల్వకుంట్ల సంజయ్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ఐదు దశాబ్దాల పాలనలో వ్యవసాయాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసి, రైతులను గోసపెట్టిన కాంగ్రెస్ పార్టీ., ఇప్పటికీ అదే పనిచేస్తున్నదని విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నిస్సిగ్గుగా, నిర్లజ్జగా మాట్లాడిన మాటలు వ్యవసాయంపై కాంగ్రెస్ నేతల అవగాహన లేమికి నిదర్శనమని మండిపడ్డారు.. ఐదు దశాబ్దాలపాటు కాంగ్రెస్ పార్టీ కరెంటు, ఎరువులు, నీళ్లు ఇవ్వకుండా, ప్రాజెక్టులు కట్టకుండా, చెరువులు బాగుచేయకుండా వ్యవసాయాన్ని అధోగతి పాలు చేసి, రైతన్నల ఆత్మహత్యలకు కారణమైందని ధ్వజమెత్తారు. ఇప్పుడిప్పుడే కుదటపడుతున్న తెలంగాణ రైతుల కడుపులు కొట్టేవిధంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని అన్నారు.. రైతులకు మూడు గంటల కరెంట్ చాలన్న వ్యాఖ్యలపై రైతులకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కరెంటు పరిస్థితులపై రైతులు గుండెలపై చేతులు వేసుకొని ఆత్మపరిశీల చేసుకోవాలని కోరారు. ఆరు గంటలపాటు కరెంట్ ఇస్తానన్న కాంగ్రెస్, ఏనాడైనా మూడుగంటల పాటైనా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. నాడు నాట్లు వేసే కాలం వచ్చిందంటే ఎరువుల దుకాణాల ముందు చెప్పుల వరుసలు, విత్తనాల దుకాణాల ముందు క్యూలైన్లు ఉండేవి కావా అని ప్రశ్నించారు. ఎండకాలం వచ్చిందంటే ఎండిన పంటలు, సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు నిత్యకృత్యమయ్యేవని 2014 తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఒకవైపు సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయతో చెరువులను బాగుచేస్తూనే.. మరోవైపు రైతుబంధు వంటి విప్లవాత్మక పథకాలు అమలు చేశామని డాక్టర్ సంజయ్ వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. సంజయ్ తోపాటు జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చీటి వెంకటరావు, ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్, జెడ్పిటిసి భారతి రమేష్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దశరధ్ రెడ్డి, మండల రైతు అధ్యక్షులు సుగుణాకర్ రావు,వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి,ఇబ్రహీంపట్నం సర్పంచ్ నేమురి లత సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం మండల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,ఎంపీటీసీలు,బీఆర్ఎస్ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# మనం తినే ముద్దలో ఒక మెతుకు సహాయం చేయడమే.. రెడి టూ సర్వ్ ఫౌండేషన్ ఉదేశ్యం,

సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి వద్ద ఉన్న అనాధలకు రోగుల సహాయకులకు రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం,



**హైదరాబాద్ ,జూలై 17,(నేటి మనదేశమ్):** రెడీ టు సర్వ్ ఫౌండేషన్ వారు ప్రతి ఆదివారం ఒక్కో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గత పది సంవత్సరాలుగా అనాధలకు రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని,పేద రోగులకు అవసరమయ్యే మందులు అందిస్తారని ఎలాంటి సపోర్ట్ లేని వృద్ధులకు వృద్ధాశ్రమం కూడా నడిపిస్తున్నారని అన్నారు.శ్రీకాంత్ రెడ్డి ఫిలిమ్ డైరెక్టర్ ఆయన మాట్లాడుతూ.. రెడి టూ సర్వ్ ఫౌండేషన్ పెద్ది శంకర్ ఆధ్వర్యంలో నన్ను ఇక్కడికి ఇన్విట్ చేయడం చాలా సంతోషంగా ఉంది, ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇలాంటి గొప్ప కార్యక్రమ%శీ% చేయడం దేవుడిచ్చిన వరం అన్నారు.చిట్టి బాబు జబర్దస్త్ ఆర్టిస్ట్ మాట్లాడుతూ.. ఇలాంటి వారిని ప్రోత్సహించడానికి సర్వదా మేము ముందుంటామని అలాగే ప్రజలు ముందుకు రావాలని కొనియాడారు.ఇంద్ర సేన సినీ ఫిలిమ్ డైరెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, ఆధ్వర్యంలో ఆదివారం.. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. అన్ని దానాలలో కల్లా అన్నదానం ఎంతో గొప్పదని చెబుతూ ఉంటారు. రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఇలాంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆకాంక్షించారు... అన్నదానం అంటే ప్రాణాన్ని దానం చేయడమేనని అన్నదానాన్ని ఒక యజ్ఞంలా భావించి చేసేవారు చాలా అరుదు.. ఆ లిస్టులో రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఉండడం విశేషమని అన్నారు.జగదీశ్వరి సినీ ఆర్టిస్ట్ మాట్లాడుతూ.. ఇంతమంది పేషెంట్స్కు అన్న దానం చేయడం మాములు విషయం కాదు ఎందుకంటే శంకర్ ఆధ్వర్యంలో నేను ఇక్కడికి వచ్చి ఈ ఫౌండేషన్ ద్వారా నేను కూడా ఫుడ్ పంచడం ఆనందంగాఉంది ఆసుపత్రి వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది శంకర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ పెద్ది శంకర్ గౌడ్ మాట్లాడుతూ..ఈ విధంగా సేవ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇందులో భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి ఈ రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ సేవ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. అనంతరం వ్యవస్థాపకులు పెద్ది శంకర్ ఆధ్వర్యంలో..రెడి టూ సర్వ్ ఫౌండేషన్ ఎవరైనా రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ద్వారా కలిసి సేవా కార్యక్రమాలు చేయాలనుకుంటే ఈ నెంబర్ కు సంప్రదించగలరని 9701295527 కోరారు. ఈ కార్యక్రమంలో.. ముఖ్య అతిథులుగాసినీ ఆర్టిస్టులు,విజయ్ భాస్కర్, ఆర్టిస్ట్ డాక్టర్ సందీప్ గాంధీ హాస్పిటల్. డాక్టర్ జగదీశ్వరి, రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ,చైర్మన్ పెద్ది శంకర్, కోఆర్డినటర్ ప్రకాష్ యాదవ్, శివ చైతన్య, శివ నేత,సుశాంత్,నవీన్, బీటీ నాయుడు, నరేంద్ర వర్మ,నరేష్ గౌడ్ పరమేష్ నితిన్ శిరాజ్దీన్ రెడి టూ సర్వ్ ఫౌండేషన్ లక్ష్మణ్ పిఆర్వో పాల్గొన్నారు.

# రైతులతో రాజకీయం చేయడం ఇకనైనా మానుకోండి

కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, జూలై 17(నేటి మనదేశమ్ ప్రతినిధి)::**తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులతో రాజకీయం చేయడం ఇకనైనా మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు...సోమవారం పట్టణంలోని తన స్వగృహం జువ్వాడి భవన్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలోకృష్ణారావు మాట్లాడుతూ ఇటీవల అమెరికా పర్యటనలో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ లోని రైతాంగానికి అందించే ఉచిత విద్యుత్తు గురించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పేరుతో 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పి మిగతా విద్యుత్తును పక్కదారి మళ్లించి వేలాది కోట్ల రూపాయల దుర్వినియోగానికి అవినీతి కుంభకోణానికి పాల్పడుతున్నారని రైతులకు సరిపడా విద్యుత్ ఇవ్వాలని అన్నారు.తెలంగాణ ప్రాంతంలో సన్న చిన్నకర రైతులే ఎక్కువ మంది ఉన్నారని 90% రైతులు మూడు నుంచి నాలుగు ఎకరాలు భూమి ఉన్నారని కావున 8 గంటల విద్యుత్ సరిపోతుందని మిగతా 16 గంటల విద్యుత్ లో కుంభకోణం జరుగుతున్నదని రేవంత్ రెడ్డి చెప్పారని కానీ రేవంత్ రెడ్డి వాఖ్యాన్ని వక్రీకరిస్తూ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ ఇవ్వద్దంటుందని తాము మాత్రం 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ రైట్స్ ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఉచిత విద్యుత్ రైతులకు అందిస్తుందని నాణ్యమైన విద్యుత్ అందిస్తుందని అన్నారు. 16 గంటల విద్యుత్ కుంభకోణంలో సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఇందులో జరిగిన అవినీతిని బయటకు తీయాలని కృష్ణారావు డిమాండ్ చేశారు.. ఇప్పటి వరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇవ్వలేదని 2018 జరిగిన శాసనసభ ఎన్నికల్లో మంత్రి కేటీఆర్ తెలంగాణ రాష్ట్రంలో సొంత జాగాలో ఇల్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరికి 5 లక్షల రూపాయలు ఇచ్చారో ఒక పేరైనా చెప్పగలరా కేటీఆర్ కనీసం ఒక్కటంటే ఒక్క ఇంటికి కూడా మీరు ఐదు లక్షల రూపాయలు ఇవ్వలేదని అన్నారు. అలాగే ఎన్నికల హామీలు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి ఈరోజు వరకు ఎందుకు రుణమాఫీ చేయలేదని అన్నారు.. కోరుట నియోజకవర్గంలోని మల్లాపూర్ మండల ముత్యంపేటలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసినటువంటి నిజాం చెక్కర కర్మాగారాన్ని పూర్తిగా మూసివేయించిన ఘనత మీద అని ఇప్పటివరకు ఆ ఫ్యాక్టరీని ఎందుకు తెరిపించలేదని బహిరంగంగా ప్రజలకు చెప్పే ధైర్యం ఉందా కేటీఆర్ అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు భృతి ఇవ్వలేదని ముఖ్యంగా తెలంగాణ రైతాంగాన్ని అన్ని విధాల అష్టకష్టలపాలు చేస్తున్నారని రైతులు పండించిన ధాన్యం సేకరణ సమయంలో రైస్ మిల్లర్లు క్వింటాలుకు 8 కిలోల ధాన్యాన్ని కోత విధించారని ఆరోజు దాన్ని ఎందుకు అడ్డుకోలేరని ఈ రోజైనా తెలంగాణ ప్రాంత రైతాంగాన్ని ధాన్యం విషయంలో 8 కిలోల కోత ఎందుకు విధించాలని ఏ రైస్ మిల్లర్ పై చర్య తీసుకున్నారో బహిరంగంగా చెప్పగలరా కేటీఆర్ అని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. బషీర్బాగ్ కాల్పుల సంఘటనలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో మీ తండ్రి కెసిఆర్ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రభుత్వంలో భాగంగా ఉండి ఆ కాల్పుల సంఘటన జరుగుతుందని తెలిసి ఉండి కూడా ఎందుకు అడ్డుకోలేదని పైగా అప్పటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తారక రామారావు పేరును నీకు తారక రామారావు అని పెట్టుకున్నారని ఆంధ్ర నాయకుల పట్ల ఇంతటి స్వామి భక్తీ ఉన్న వ్యక్తి ఇప్పుడున్న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో ఎవరికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయిని ఎవరు వ్యాపార భాగస్వాములు అనేది తెలంగాణ ప్రాంత ప్రజానీకానికి తెలుసు అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం త్వరలోనే గద్దె దిగుతుందని రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రాంత ప్రజలు సరైన తీర్పు ఇస్తారని జువ్వాడి కృష్ణారావు అన్నారు ..ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు



తిరుమల గంగాధర్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎంఏ నయిం, ప్రధాన కార్యదర్శి తుపాకుల బాజన్న,కార్యదర్శులు మ్యాకల నర్సయ్య, దండవేని వెంకట్, సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్, మెట్పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజి రెడ్డి, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు అబ్దుల్ హఫీజ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, జాగిలం భాస్కర్, చిలువేరి విజయ్, నజీముద్దీన్ ,జబ్బార్ బారి, వాసం అజయ్, దాసరి నవీన్, కంబ సురేష్ ,ఇర్షాద్ అలీ, యాదగిరి ఇద్దయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## బహుజనుల బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం

**సంగారెడ్డి జులై17 (నేటి మన దేశమ్ ప్రతినిధి )**సంగారెడ్డి పట్టణంలో జిల్లా పరిషత్ నందు బహుజనుల బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా డిసిసిబి ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ పట్నం మాణిక్యంను బహుజనులు ఆహ్వానించడం జరిగింది ఈ వేడుకలో పట్నం మాణిక్యం ను శాలువాతో సత్కరించారు అనంతరం వారు కొబ్బరికాయ కొట్టి బోనల జాతర ప్రారంభించారు పట్నం మాణిక్యంతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి మాజీ ఎంపీపీ బైండ్ల అశోక్ బహుజన నాయకులు శ్రీకాంత్ దుర్గేశ్ శ్రీనివాస్ మరియు మహిళలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు,

## జిల్లా ఎస్పీ భాస్కర్ ను కలిసిన డిఎస్పీ గా వెంకటస్వామి



**జగిత్యాల, జూలై 17(నేటి మనదేశమ్ ప్రతినిధి)** :జగిత్యాల విధులు నిర్వహిస్తున్న డీఎస్పీ రత్నపురం ప్రకాష్ హైదరాబాద్ పోలీస్ కార్యాలయానికి కు బదిలీ చేస్తూ, ఖమ్మం సీటీసీలో ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న వెంకటస్వామిని జగిత్యాలకు బదిలీ చేస్తూ డిజిపీ అంజన్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈమేరకు జగిత్యాల నూతన డీఎస్పీ గా ఎన్. వెంకటస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు..

## పాత బ్రిడ్జి తాత్కాలిక పనులు చేపట్టాలి



**రామడుగు / కరీంనగర్ జూలై 17 ( నేటి మనదేశమ్ ప్రతినిధి ) :** ప్రమాదాలు జరుగక ముందే తాత్కాలిక మరమత్తులు యుద్ధ ప్రాతిపదికన వెంటనే చేపట్టాలని మహిళ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న డిమాండ్ చేశారు. తేలికపాటి వర్షానికే బ్రిడ్జి మీద బురధమయమై , గుంటలు ఏర్పడి వాహనాలు దారులకు , పాధచారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె రామడుగు మండల కేంద్రంలోని పాత బ్రిడ్జి నీ పరిశీలించారు. పాత బ్రిడ్జి ప్రమాద స్థాయిలో ఉన్నందున కొత్త బ్రిడ్జి పనులు మరింత వేగవంతం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. లేని పక్షంలో నిరసన గా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

## ఎల్.చంద్రశేఖర్ ను పరామర్శించిన ఎంపీ అర్వింద్.

**జగిత్యాల, జూలై 17(నేటి మనదేశమ్ ప్రతినిధి)::**బీజేపీ సీనియర్



నాయకులు ఎల్.చంద్రశేఖర్ తండ్రి ఎల్.జి.రామ్ ఇటీవల మృతి చెందగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సోమవారం ఎల్.చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎల్.జి రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎం.పి అర్వింద్ ఎల్.జి. రామ్ జీవిత విశేషాలను అడిగి తెలుసుకున్నారు.బలహీన వర్గానికి చెందిన ఎల్.జి రామ్ తన స్వశక్తితో ఎదిగి జగిత్యాల ప్రాంతం లో తిరుగులేని వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచాడన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి ప్రవీణ్, నియోజకవర్గ ఇన్చార్జ్ మదన్మోహన్, నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, పడాల తిరుపతి, వీరబత్తిని అనిల్, జగదీష్, పవన్ సింగ్ తదితరులున్నారు.

# క్రీడలలో మన యువకులు జాతీయ స్థాయికి చేరుకోవాలి

**సుజేంద్ర శెట్టి కాంగ్రెస్ జాతీయ నాయకులు**

**నారాయణపేట జులై17(నేటి మన దేశమ్ ప్రతినిధి)** నారాయణపేట మండలం లోని తిర్మలపూర్ గ్రామంలో సుజేంద్ర శెట్టి యువసేన అద్వర్యం లో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంటును పూజ కార్యక్రమం నిర్వహించి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సుజేంద్ర శెట్టి ఆటను మొదలుపెట్టి కాసేపు ఆడి అందరిని ఉత్తేజపరిచారుతదుపరి



సుజేంద్ర శెట్టి మాట్లాడుతూ నారాయణ పేట నియోజకవర్గం నుండి 60 కి పైగా టీములు టోర్నమెంట్ పాల్గొనడం చాలా సంతోషమని మన పేట నియోజకవర్గం యువకులు అన్ని ఆటలలో జాతీయస్థాయివరకుచేరుకోవాలని ఆకాంక్షించారు, అలాగే క్రీడలుఆరోగ్యంతోపాటు మానసికపునరుత్తేజానికిదోహదపడు తుందని అన్నారు ఈ కార్యక్రమంలో టోర్నమెంటు నిర్వహాలు ఉట్కూర్ నరసింహ,ఇంటెన్కీ వెంకటేష్ సురేష్ నాయక్,సీతసుదర్శన్ బీసీ సేనా రాష్ట్ర కార్యదర్శి జే.వి రావ్ ,రామేష్ కుమార్ మాజి కౌన్సిలర్,దత్తు ప్రకాష్ యాదవ్, రమేష్ నాయక్,బొంబై రాములు,మల్లిఖార్జున్,కే.సీ మోహన్,శివ,విరేష్ బాబు,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

## మెట్టు గడ్డ ఆంజనేయ స్వామి దేవాలయం లో అన్న దానము

**నారాయణపేట జులై17(నేటి మన దేశమ్ ప్రతినిధి)**నారాయణపేట సుభాష్ రోడ్డు ప్రాంతంలో ఉన్నా మెట్టు గడ్డ ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రతి అమావాస్య రోజు అన్నదానం చేయడం జరుగుతుంది అలాగే ఈ రోజు అమావాస్య సందర్భంగా స్వామి వారికి పూజ కార్యక్రమం తరువాత అన్నదానం లో భక్తులు అధిక



సంఖ్య లో పాలుగోన్నారు ఈ కార్యక్రమంలో నిర్వాకులు బండి ఆనంద్ వకీల్ ప్రవీణ్ ఉట్కూర్ మలేష్ నక్క హరి నర్సిహ గౌడ్ గజ్జలి గజాలప్ప తదితరులు పాలుగోన్నారు

## పారిశుద్ధ కార్మికుల డిమాండ్ లు పరిష్కరించాలి

**మండల అధ్యక్షులు కావాలి నరహరి**



**నారాయణపేట జులై17(నేటి మన దేశమ్ ప్రతినిధి)** ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో గత 12 రోజులుగా పరిశుద్ధ కర్మిలకులు చెపట్టిన నిరహర దిక్షకు మద్దతు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి మాట్లాడుతూ వెంటనే పరిశుద్ధ కార్మికుల డిమాండ్ లను పరిష్కరించాలని వారి ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని 11 పీఆర్ సీ లో నిర్ణయించినట్టుగా మినిమమ్ బేసిక్ గా 19500 వేతతాన్నీ ఇవ్వాలని డిమాండ్ చేసారు ఒకవేళ కేసీఆర్ మీ హమిలను నెరవేర్చకపోతే ఇంకో నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది మీ డిమాండ్ లను పరిష్కారిస్తుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జీ.శివకుమార్ ఎసీసెల్ జిల్లా అధ్యక్షులు ఊసు బాలకృష్ణ టౌన్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్,ధన్వాడ మండల కోశధికారి ఒగ్గు వెంకట్రాములు,మండల మైనార్టీ అధ్యక్షులు ఖదీర్ పాషా,కాంగ్రెస్ పార్టీ అసంఘటిత కార్మిక విభాగ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇర్ఫాన్,వార్డు మెంబర్ చిన్న మల్లేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్,రాజు,వెంకట పురం రాము గౌడ్,పూజారి నర్సిములు, యూసుఫ్,యూత్ కాంగ్రెస్ నాయకులు చిట్టేం రాఘవెందర్ రెడ్డి,కుర్వ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## బనదేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల పూజలు

**నారాయణపేట జులై17(నేటి మన దేశమ్ ప్రతినిధి)** పట్టణానికి



సమిపంలో గల కళ బేల గుందే బనదేశ్వర స్వామి దేవాలయం అమావాస్య సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది ఈసందర్భంగా నిర్వాహకులు స్వామివారికి రుద్రాభిషేకం బిల్వార్చన పుష్పాలంకరణ అష్టోత్తర నియమావలి ప్రత్యేక పూజలతోపాటు నైవేద్యం మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు భక్తులు మహిళలు పరిసర ప్రాంతాల.ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు

# మద్యం సేవించి వాహనం నడిపి, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనదారులకు కౌన్సెలింగ్

**మైనర్ వ్యక్తి వాహనం నడిపి పట్టుబడితే వాహన యజమాని పై కేసు నమోదు చేస్తాం**

**జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**




**జగిత్యాల, జూలై 17(నేటి మనదేశమ్ ప్రతినిధి)**::మైనర్ వ్యక్తి వాహనం నడిపి పట్టుబడితే వాహన యజమాని పై తప్పకుండా కేసు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ హెచ్చరించారు..గత రెండు రోజులు గా జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాస్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్,విత్ ఔట్ నెంబర్ ప్లేట్, ట్రిపుల్ రైడింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వివిధ ప్రాంతాల్లో పటుబడ్డ 40 మంది వాహనదారులకు సోమవారం ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లోని కౌన్సిలింగ్ సెంటర్ లో వారి కుటుంబ సభ్యులను పిలిపించి వారి సమక్షంలో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని, ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని అన్నారు.వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని అన్నారు.

**మైనర్ వ్యక్తి వాహనం నడిపి పట్టుబడితే వాహన యజమాని పై కేసు నమోదు చేస్తాం.**

జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక శ్రద్ధ ఉంచడం జరిగినదని వాహన యజమానులు మైనర్ వ్యక్తికి వాహనం ఇవ్వకూడదని, వాహనం ఇచ్చినచో వారు తెలిసి తెలియని డ్రైవింగ్ తో వాహనం నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, దానితో వారికి ఎదుటి వ్యక్తులకు ప్రమాదం జరగటం వల్ల రెండు కుటుంబాలు నష్ట పోతున్నాయని కావున మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ మైనర్ కు వాహనం ఇచ్చి ఏదైనా ప్రమాదం జరిగిన లేదా మైనర్ డ్రైవింగ్ చేస్తూ వాహనం తో పట్టుబడిన వాహన యజమాని పై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

**రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండా వాహనం నడిపిన, నంబర్ ప్లేట్ దాచినా లేదా కొన్ని నంబర్లు తొలగించినా ఇకపై కేసులు నమోదు.**

నిబంధనలకు విరుద్ధంగా , ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్ తో పాటు తప్పుడు నంబర్ లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్ష రాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయి. కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారు. ఇలాంటి వారు వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కావున జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించి



తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబంధనల ప్రకారం బిగించు కోవాలని, లేని పక్షం లో వాహనాలపై నంబర్ లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారుడిపై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని సూచించారు .ఈ మధ్యకాలంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి చైన్ స్నాచింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ యొక్క తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించలని కోరారు. ఈ సందర్భంగా మద్యం సేవించిన వారితో ఈరోజు నుండి మద్యం సేవించి వాహనాలు నడపమని, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనము నుడుపునపుడు హెల్మెట్ తప్పకుండా దరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సెలింగ్ వచ్చిన వారిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపినారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తూ రెండోసారి పట్టుబడితే వారికి జైలు శిక్ష తప్పదని అన్నారు.ఈ సందర్భంగా ఓవర్ స్పీడ్/ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం/ రాంగ్ సైడ్ డ్రైవింగ్/సెల్ ఫోన్ డ్రైవింగ్/ మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగిన ప్రమాదాల గురించి ఆడియో, వీడియో ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీంద్ర కుమార్, రవీంద్ర రెడ్డి, ఆర్ఐ నవీన్, ట్రాఫిక్ ఎస్.ఐ రాంచంద్రం, డీఆర్ఎస్బీ ఆర్ ఎస్ఐ కృష్ణ, ట్రాఫిక్ సిబ్బంది, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఘనంగా బంగారు బోనం ఉత్సవ్

**కరీంనగర్ జూలై 17 ( నేటి మనదేశమ్ ప్రతినిధి ) :**బోనాల పండుగతో సుఖసంతోషాలు వెదజల్లుతాయి. తద్వారా ప్రకృతి ఒడిని చాలా గొప్పగా అనుభవించిన వారమవుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా?వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు. స్థానిక రేకుర్తిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్ ఉత్సాహంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ బంగారు బోనం ఉత్సవానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి మహాశక్తి స్వరూపినికి పూజా కైంకర్యాన్ని శాస్త్రోంగా నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బోనాలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకత ఉందని, బోనాల పండుగ ద్వారా తెలంగాణలో పండుత వాతవర్ణం ఒక మాసం పాటు వివిధ ప్రదేశాలలో పెద్ద ఎత్తున సామూహికంగా జరుపుకుంటారని తెలుపారు. మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా బోనాలకు ప్రత్యేకత ఉందని చాలా ఘనంగ జరపుకుని ప్రకృతి దేవత ఆశీస్సులు పొందుతారని అన్నారు. ఆషాడ మాసం బోనాలకు చాలా విశిష్ఠమైనది . వివిధ కులస్తుల వారు బోనాలను వేడుకగగా కుటుంభ సభ్యుల సమక్షంలో అత్యంత భక్తి శ్రద్ధలతో సమర్పించి అమ్మవారి యొక్క కృపా కటాక్షములను పొందుతారని పేర్కొన్నారు.మన రాష్ట్రంలో బోనాలకు విశిష్ఠత ఉందని మతాలకతీతంగా అట్టహాసంగా నిర్వహిస్తు తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా మత సామరస్యాన్ని పెంపొందించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తుందని వివరించారు.ఆషాఢ మాసం రాగానే బోనాలను ప్రత్యేకంగా ఉత్సవంలా నిర్వహిస్తారని రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ బోనాల ఉత్సవాలను



అంగరంగ వైభవంగా సపరివార సమేతంగా అందరు పాల్గొని వనదేవతల యొక్క ఆశీస్సులను పొందుతారని అన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి అమ్మవందనం అమ్మా, ఊరు బైలెల్లినాదే పట్నం బైలెల్లినాదే బోనం సమర్పించడానికి నృత్యాలు చాలా ఆకర్షించాయి. సుమారు యాబై మంది విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా ముప్పై మంది పోతురాజుల వేశధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దిశ జర్నలిస్ట్ గుండేటి కిరణ్ గుండె పోటుతో మృతి

**కోరుట్ల జులై 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి):**::దిశ పత్రిక కోరుట్ల ఆర్సీ ఇంచార్జ్ గుండేటి కిరణ్ గుండె పోటుకు గురై మృతి చెందిన సంఘటన సోమవారం కోరుట్ల పట్టణంలో చోటు చేసుకుంది..జర్నలిస్ట్ గుండేటి కిరణ్పత్రికా రంగంలో తనకంటూ ఒక ముద్ర వేసుకున్న ఆయన సోమవారం అకస్మాత్తుగా మృతి చెందారు.. సోమవారం ఉదయం జరిగిన ఓ ప్రెస్ మీట్ కు వెళ్లి వచ్చిన కిరణ్ చాతి నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు దగ్గర లోని ఓ ప్రైవేటుకు ఆసుపత్రికి తరలించారు..అప్పటికే కిరణ్ మృతి చెందినట్లు వైద్యులునిర్ధారించారు. దీంతో కిరణ్ కుటుంబం, శోకసముద్రంలో మునిగిపోయింది.. కిరణ్ పార్థివదేహానికి కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, రాష్ట్ర టియుడబ్ల్యూజే హెచ్ 143 (ఐజేయు)




రాష్ట్ర కార్యదర్శి గంగుల రాంగోపాల్, జగిత్యాల జిల్లా ప్రింట్ మీడియా అధ్యక్షులు షికారి రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు అంజు గౌడ్ ఇతర పాత్రికేయులు నివాళులర్పించారు.. కిరణ్ కు భార్య తోపాటుఓ కుమారుడు ఉన్నారు.. 20 నంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో కిరణ్ చేసిన సేవలను కోరుట్ల ప్రెస్ క్లబ్ సభ్యులు కొనియాడారు.. అతని ఆకస్మిక మృతి పత్రిక రంగానికే తీరని లోటని తోటి పాత్రికేయులు అన్నారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తోటి పాత్రికేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుండి ఎల్ ఎం బి లోకి నీటిని విడుదల**

## చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

**వేములవాడ, జూలై 17 నేటి మన దేశమ్ ప్రతినిధి** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ లు సోమవారంమిడ్ మానేరు జలాశయంలోని జలాలను దిగువకు విడుదల చేశారు.ప్రస్తుతం శ్రీ రాజ రాజేశ్వర స్వామి జలాశయం (మిడ్ మానేరు జలాశయం) లో 15 టీఎంసీల నీరు ఉంది. లోయర్ మానేరు డ్యాంలో ప్రస్తుతం 7 టీఎంసీల నీరు ఉంది. ఆగస్ట్ మాసం సగ భాగం ముగిసిన వర్షాలు పడక రైతులు పంటల సాగు కోసం దీనంగా మోగులు వైపు ఆశగా చూస్తున్నారు. ఈ నేపథ్యంలోవర్షాభావ పరిస్థితులనూ అధికమిస్తూ పంట క్షేత్రాలకు సాగుకు జలాలు అందించేందుకు వీలుగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని మిడ్ మానేరు గేట్లను 4 గేట్లను ఎత్తి లోయర్ మానేరు డ్యాం లోకి 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. లోయర్ మానేరు జలాశయం నుండి త్వరలోనే ఎల్.ఎండి దిగువకు నీటిని విడుదల చేస్తారు. తద్వారా ప్రభుత్వం పది లక్షల ఎకరాల్లో సాగు కు ఆటంకం కలగకుండా చూస్తుంది.కార్యక్రమం లో శాసన సభ్యులు సుంకె రవి శంకర్, రసమయి బాలకిషన్ లు పాల్గొన్నారు.





# సమస్యల పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**జగిత్యాల,జూలై 17(నేటి మనదేశమ్ ప్రతినిధి)**:: ధరణి కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు..ధరణి పోర్టల్ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ల సంబంధిత సమస్యలపై విధులు నిర్వహించడానికి నియమించిన కంప్యూటర్ ఆపరేటర్లు తమ సమస్యను పరిష్కరించాలని సోమవారం జగిత్యాల ధరణి టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలసి ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినతి పత్రాన్ని పూర్తిగా చదివి ఆపరేటర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో సంఘం జగిత్యాల అధ్యక్షులు చీటి అభిలాష్ రావు, ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నగనూరి హరీష్ ,కార్యవర్గ సభ్యులు, కంప్యూటర్ఆపరేటర్లు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం

**ప్రత్యేక పుష్పాలంకరణలో స్వామి వారు**



**నారాయణపేట జులై17(నేటి మన దేశమ్ ప్రతినిధి)** పట్టణంలోని యాదగిర్ రోడ్ గల అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆమావాస్యను పురస్కరించుకుని అలయకమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు అంతకు ముందు స్వామి వారికి మహా అభిషేకం ప్రత్యేక పూజలు అలంకార పంక్తి నైవేద్యం మహా మంగళహారతి తీర్థప్రసాదా వితరణ నిర్వహించారు మహిళలు భక్తులు పట్టణ ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు

## నారాయణ పేట జిల్లా గౌడ సంఘం కన్వీనర్ గా భీమయ్య గౌడ్ ఎన్నిక

**నారాయణపేట జులై17(నేటి మన దేశమ్ ప్రతినిధి)**నారాయణపేట



జిల్లా గౌడ సంఘం కన్వీనర్ గా భీమయ్యగౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సోమవారం మండల కేంద్రమైన దామరగిద్ద లో ఏర్పాటుచేసిన గౌడ ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఈ సమావేశంలో కన్వీనర్ తో పాటు జిల్లా కో కన్వీనర్ గా అడ్వకేట్ రాజేశ్వర్ గౌడ్ ను ఎన్నుకున్నారుగౌడ సంక్షేమమే ధ్యేయంనాపై నమ్మకం ఉంచి గౌడ సంఘం జిల్లా కన్వీనర్ గా ఎన్నుకోవడంతో నాపై మరింత బాధ్యత పెరిగిందని నూతన కన్వీనర్ భీమయ్య గౌడ్ అన్నారు . గౌడ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ త్వరలోనే గ్రామ గ్రామాన పర్యటించి గౌడ సోదరులను కలిసి వారి సలహాలు సూచనలు మేరకు గ్రామ కమిటీలు మండల కమిటీలు తాలూకా కమిటీలను ఏర్పాటు చేసి జిల్లా కమిటీని పూర్తిస్థాయిలోనియమించడంజరుగుతుందన్నారు. జిల్లాలోని గౌడ బాంధవులందరూ ఏకమై ఒక తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు నారాయణపేట జిల్లా కేంద్రంలో త్వరలోనే జిల్లా కావున సంఘం కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు . ఈ సమావేశంలో గౌడ సోదరులు నారాయణ గౌడ్ సాయిలు గౌడ్ ఆనంద్ గౌడ్, కృష్ణ గౌడ్ నరసింహులు గౌడ్ వరదరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటిన కలెక్టర్

**కరీంనగర్ జూలై 17 ( నేటి మనదేశమ్ ప్రతినిధి ) :**రేపటి తరాలకు



మొక్కల అవశ్యకత గురుంచి తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ ప్రాంగణం లో ఎంపీ సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ తమ పిల్లలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి తరాలకు మొక్కల అవష్యకతను తెలిపడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రేపటి తరాలకు, ముఖ్యంగా చిన్న పిల్లలకు మొక్కల అవసరం గురించి తెలపవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని రక్షించుకొనే భాద్యత కూడా మనమే చేపట్టాలి అన్నారు. అదే విధంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ 6 విడతలో ప్లాస్టిక్ బ్యాగులను, ప్లాస్టిక్ సంబందించిన వస్తువులను వాడకూడదని, క్లాత్ బ్యాగ్స్ వాడడం వాల్ల మన భూమిని, నీటిని కాపాడుకున్న వాళ్ళము అవుతాము అన్నారు. ఇంతటి మంచి అవకాశం కల్పించిన రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ సభ్యులుగారెపల్లి సతీష్, పుటకం రవీంద్రనాథ్ ఠాగూర్, కలెక్టర్ సీసీలు నర్సింహారావు, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి.

## జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్.



**జగిత్యాల జులై 17(నేటి మనదేశమ్ (ప్రతినిధి):** పెన్షనర్స్ సమస్యలు సత్వరం పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అస్సోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు .సోమవారం జిల్లా కేంద్రంలో టీ ఎన్జీవో సంఘ సమావేశ మందిరంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అస్సోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 20 న జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్ లో జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేసి రాష్ట్ర అస్సోసియేషన్ కు ,ప్రభుత్వం కు ఫ్యాక్స్ ద్వారా పంపారు. ఆ తీర్మానాలను సభ్యులకు వివరించారు.ప్రతి నెల మొదటి తేదీననే అన్ని జిల్లాల పెన్షన్లు చెల్లించాలని,.అన్ని కార్పొరేట్ , ప్రైవేటు హాస్పిటల్స్ లలో నగదు రహిత చికిత్స ( ఈ.హెచ్.ఎస్. ) వైద్యం అమలు చేయాలి. గరిష్ట పరిమితి ఎత్తివేయాలని,1 జులై 2023 నుండి వర్తించునట్లు కొత్త పి.ఆర్.సి. నియమించి ఇంటీరియం రిలీఫ్ ప్రకటించాలని, బకాయివున్న 2 కరువు భత్య వాయిదాలను వెంటనే ప్రకటించి ఏక మొత్తంలో చెల్లించాలని,ప్రతి జిల్లాలో వెల్ నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి, నిష్ణాతులైన డాక్టర్లను, శాశ్వత సిబ్బందిని నియమించి, ఉచిత టెస్టులు చేసి, సరిపడ మందులు ఉచితంగా యివ్వాలని, సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెండింగులో యున్న మెడికల్ రీ ఎంబర్స్ మెంట్, పి.ఆర్.సి. వాయిదాలు, ఇతర ఏరియర్స్ బిల్లులు వెంటనే చెల్లించాలని,గత పి.ఆర్.సి.రికమండ్ చేసిన 20 సంవత్సరాల సర్వీసుకు ఫుల్ పెన్షన్ చెల్లించాలని, ,ఆంధ్రప్రదేశ్ లో యిచ్చిన మాదిరిగా తెలంగాణా లో కూడా బస్సు ఛార్జీలలో సీనియర్ సిటిజెన్లకు రాయితీ యివ్వాలని,ఎయిడెడ్ ఉద్యోగులకు, గ్రంథాలయ సిబ్బందికి,దేవాలయ, అటానమస్ బాడి సిబ్బందికి, మార్కెటింగ్ సిబ్బందికి మెడికల్ రీ ఎంబర్స్ మెంట్ సౌకర్యం, ఈ.హెచ్.ఎస్.ను అమలు చేయాలని,పెన్షనర్స్ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేసి ఐ.ఏ.ఎస్..స్థాయి అధికారిని డైరెక్టర్ గా నియమించి పెన్షనర్ల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని తీర్మానాలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,రగుపతి,ఉపాధ్యక్షులు వి.ప్రకాష్,ఎం.డి.యాకూబ్,మహిళా కార్యదర్శి బి.కరుణ,సంయుక్త కార్యదర్శులు .సత్యనారాయణ, విట్ఠల్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు .ఆశోక్ రావు,విద్యాసాగర్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు గంగాధర్,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,మెట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్, నాయకులు ఉప్పు గళ్ళ మురళీదర్,వేణు గోపాల్ రావు,మనోహర్ రావు, ప్రసాద్,వివిధ యూనిట్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ చంద్రబాబు వారసత్వ పార్టీ

రాహుల్ ను విమర్శించే స్థాయి కేటీఆర్ లేదు..
దేశ సమైక్యత కోసం కృషి చేస్తుంది రాహుల్ గాంధీ
24 గంటల విద్యుత్ సరఫరా కాంగ్రెస్ పుణ్యమే
బీఆర్ఎస్ కేబినెట్ లో 90% చంద్రబాబు టీడీపీలో ఉన్నవారే
చంద్రబాబు డైరెక్షన్ లోనేబీఆర్ఎస్
పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



**జగిత్యాల, జూలై 17(నేటి మనదేశమ్ (ప్రతినిధి):**:దేశ సమైక్యత కోసం కృషి చేస్తున్నది రాహుల్ అని, రాహుల్ గాంధీ ను విమర్శించే స్థాయి కేటీఆర్ లేదని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కేటీఆర్ జగిత్యాల పట్టణ సందర్శన సందర్భంగా రాహుల్ గాంధీ పై విమర్శలు చేయడం పై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీకి ఎడ్లు తెలియవు.. ఎవుసం తెలియదన్న కేటీఆర్ వ్యాఖ్యల పై ఎడ్లు -ఎవుసం నీకు తెలుసా అని కేటీఆర్ ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు.మీలాగా వాస్తవాలను వక్రీకరించడం రాహుల్ గాంధీకి తెలియదనీ ఎద్దేవా చేశారు.పూటకో మాట మాట్లాడేవాడివి నువ్వు అని కేటీఆర్ పై జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు.రాహుల్ గాంధీ స్థాయి ఎక్కడా..నువ్వు ఎక్కడ అని కేటీఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉచిత విద్యుత్ ప్రారంభించిన్నప్పుడు, కేటీఆర్ కు కనీసం ఉచిత విద్యుత్ అంశంపై అవగాహన అయినా ఉందా,ఉచిత విద్యుత్ ఇచ్చినప్పుడు ఉపాధి కోసం విదేశాల్లో ఉన్నది మరిచి పోయావా అని కేటీఆర్ కు గుర్తు చేశారు.రాహుల్ గాంధీ భారత్ జోడో చేపట్టి కాశ్మీర్ నుండి కన్యకుమారి వరకు దేశ సమైక్యత కోసం కృషి చేశారని తెలిపారు.మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని కేటీఆర్ ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హెచ్చరించారు.త్యాగాల పార్టీ కాంగ్రెస్..కాంగ్రెస్ ఎన్నికల్లో వాగ్దానం చేయక పోయినా రైతులను రుణ విముక్తి చేయాలని ఏక మొత్తంలో లక్ష ఋణ మాఫీ చేశామని చెప్పారు.కాంగ్రెస్ పాలనలో పంట రుణాలు పూర్తి గా మాఫీచేశమన్నారు.తెలంగాణ లో రైతులు విద్యుత్ పై అధికంగాఆధారపడుతుండడంతో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలోరాష్ట్ర విభజనలో అధికంగా విద్యుత్ కేటాయించామని గుర్తు చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ పాలనలో 9 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చామని గుర్తు చేశారు.పంటకు సరిపడా విద్యుత్ ఇచ్చినం,విద్యుత్ కనెక్షన్ల పై ఆంక్షలు విధించలేదనీ గుర్తు చేశారు.రుణాలు సకాలంలో చెల్లించిన రైతులకు రు.5000 ప్రోత్సాహం ఇచ్చామని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.కల్లం కాడ వడ్లు జోకినం,దేశంలో ఎక్కడ లేనప్పుడు కాంగ్రెస్ ఉచిత విద్యుత్ అందించాం,పరిశ్రమలకు కోత పెట్టి వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేశామ య్త్ కేటాయించామన్నారు.రుణ మాఫీ పేరిట బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి.. నాలుగేళ్లు గడుస్తున్న మాఫీ చేయకుండా దాటవేసే దోరణి అవలంబిస్తోందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదేళ్ళ నుండి 4 శాతం వడ్డీ రాయితీ చెల్లించలేదు,విత్తన రాయితీ లేదు,రుణ మాఫీ అమలు చేయకపోవడంతో వడ్డీ భారం రైతులపై పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.జూన్ 26 నుండి రోజుకో ఎకరం చొప్పున రైతు బంధు ఇస్తామని చెప్పి నేటికీ 5 ఎకరాల వరకే రైతుబంధు ఇచ్చారని ఇదేనా రైతుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి అని నిలదీశారు.ఉచిత విద్యుత్ ప్రకటనలో మాత్రమే ఉంది..కార్యరూపం దాల్చడం లేదనీ, ఉచిత విద్యుత్ పేరిట అవినీతికి పాల్పడుతున్నారని మాత్రమే రేవంత్ రెడ్డి అన్నారనీ గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి ఉద్యమ పార్టీ నుండి వచ్చిండని, స్వతంత్రంగా ఎమ్మెల్సీ గా గెలిచి వచ్చిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని చెబుతూ,రేవంత్ చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని కేటీఆర్ కు సూచించారు.జగిత్యాలలో రబీలో విద్యుత్ సరఫరా కోసం ధర్నా చేస్తేకనీసం 12 గంటలు కూడా విద్యుత్ ఇచ్చేందుకు ఎస్ఈ హామీ ఇవ్వలేక పోయారని గుర్తుచేశారు. ఇది రైతులపై బీఆర్ఎస్ కున్న ప్రేమ అని మండిపడ్డారు.24 గంటలు ఉచిత విద్యుత్ అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పుణ్యమా అని చెప్పి ఇప్పుడు రాత్రి పూట కూడా విద్యుత్ ఇస్తు,బీఆర్ఎస్ కు జ్ఞానోదయమై 24 విద్యుత్ సరఫరా చేస్తున్నారని జీవన్ రెడ్డి చెప్పారు.మొన్నటి దాకా ఈ సోయి ఎందుకు లేదని ఎమ్మెల్సీ ప్రశ్నించారు.చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ ఇస్తామంటే ఉచిత విద్యుత్ ఇస్తారట అని ఎగతాళి చేస్తూ తీగల మీదల బట్టలు ఆరేసుకోవాలని ఎద్దేవా చేశారని గుర్తు చేశారు.ఈ మాటలు అన్నప్పుడుపోచారం శ్రీనివాస్ రెడ్డి చంద్ర బాబు వంచన లేరా అంటూ నిప్పులు చెరిగారు.గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డిసత్యవతి రాథోడ్,తలసాని శ్రీనివాస్ యాదవ్, దయాకర్ రావు,తుమ్మల నాగేశ్వర రావు అందరూ టీడీపీ నుండి వచ్చిన వాళ్ళు కాదా అంటూ ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90 శాతం చంద్రబాబు టీడీపీలో నుండి వచ్చిన వారేననీ, అలాగే కెసిఆర్ ఎక్కడికెల్లి వచ్చిండని టిడిపి నుండి రాలేదా అని నిలదీశారు.16 మంది కేబినెట్ లో మంత్రుల్లో ముగ్గురు మినహా అందరూ టీడీపీ నుండి వచ్చిన వారేనని గుర్తు చేస్తూ ఇప్పుడు సాగుతున్న కేబినెట్ చంద్రబాబు మంత్రి వర్గమని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో చంద్ర బాబు వారసత్వ ప్రభుత్వం నడుస్తోందని,మంత్రి పదవి రాలేదని కెసిఆర్ తెలంగాణ ఉద్యమం ఎన్నుకున్నాడని చెబుతూ కెసిఆర్ కు మంత్రి పదవి ఇస్తే తెలంగాణ ఉద్యమం చేసేవాడా అంటూ ధ్వజమెత్తరు.బీఆర్ఎస్ ప్రభుత్వం అవకాశవాదానికి మారుపేరు అంటూ మండిపడ్డారు.ప్రతి క్వింటాల్ పై ప్రతి రైతు వేలు నష్టపోతున్నారని,ధర్మకాంట తూకం లెక్కలోకి తీసుకోకుండా మళ్ళీ తక్ షీట్ ని తెరపైకి ఎందుకు తీసుకు వచ్చారని కేటీఆర్ ను ప్రశ్నించారు.ధాన్యం అదనపు తూకం లేకుండా కొనుగోలు చేస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సవాలు విసిరారు.రాష్ట్రంలో యువరాజు అని చెప్పుకునే కేటీఆర్ ను ఉదహరిస్తూ...రైతులు నష్టపోకుండా అదనపు తూకం అరికట్టే బాధ్యత లేదా,విత్తన రాయితీ కల్పించే బాధ్యత మీది కాద.అని నిలదీశారు.తెలంగాణలో 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉన్న ఇంకా 2,400 మెగావాట్లా విద్యుత్ ఇంకా ఎందుకు ప్రారంభించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మోడీతో దోస్తూ చేస్తున్న కేసీఆర్ కాళేశ్వరం జాతీయ ప్రాజెక్ట్ కు జాతీయ హోదా సాధించకపోవడం, తెలంగాణ రాష్ట్ర హక్కులు సాధించకపోవడం మీ చేతకానితనం కాదా అని ముఖ్యమంత్రిపై జీవన్ రెడ్డి నిప్పులు చేరిగారు.రాష్ట్రంలో ఐటీఐఆర్ ను కొనసాగించలేకపోవడం మీ వైఫల్యం కాదా అని నిలదీశారు.కమిషన్ల బాగోతం కప్పిపుచ్చుకునేందుకు మోడీతో కేసీఆర్ దోస్త్ చేశారని ఆరోపించారు.రైతుకు సరిపడే నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని,రాబోయే శాసన సభ ఎన్నికలు తెలంగాణ రైతులు విద్యుత్ సరఫరాపై రెఫరెండం జరుగుతదని పేర్కొన్నారు.చంద్ర బాబు కాలం నుండి విద్యుత్ సరఫరాపై ఫైల్స్ బయట పెడుతామంటున్న మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఫైల్స్ ఎందుకు బయటపెడుతలేరని ఎమ్మెల్సీ ప్రశ్నించారు.సీఎం డీ ప్రభాకర్ రావు పట్ల తమకు విశ్వాసం ఉందని, ఈ ఆరు నెలలుగా వ్యవసాయానికి ఎన్ని గంటలు విద్యుత్ సరఫరా చేశారో శ్వేతపత్రం విడుదల చేయమని చెప్పాలన్నారు.కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు బండ శంకర్, కాంగ్రెస్ చొప్పదండి నియోజక వర్గ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య,కౌన్సిలర్ నక్క జీవన్, జున్ను రాజేందర్, పుప్పాల అశోక్, మునేంధర్ రెడ్డి, చందా రాధా కిషన్, చాంద్ పాష, కాంగ్రెస్ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేహాల్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు బొల్లి శేఖర్, మైనారిటీ సెల్ పట్టణ కార్యదర్శి హబీబ్, యూత్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు,సంగనబట్ల దినేష్, ప్రభాకర్, మహిపాల్, బీరం రాజేశం, సర్పంచ్ లు నిశాంత్ రెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ సఫిల్ గూడ లో జోరుగా అక్రమ నిర్మాణాలు

అనుమతులు ఒకలా....నిర్మాణాలు మరొక లా.......
ఇదేమని ప్రశ్నిస్తే హరీష్ రావు క్లాస్ మెట్ అని బెదిరింపులకు పాల్పడుతున్న నిర్మాణ దారుడు....
ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్న అక్రమ నిర్మాణదారులు....
చోద్యం చూస్తున్న మల్కాజ్గిరి టౌన్ ప్లానింగ్ అధికారులు........
మల్కాజ్గిరి సర్కిల్ చెట్టు కింద బ్రోకర్లతో టౌన్ ప్లానింగ్ అధికారులకు లోపాయికారి ఒప్పందాలు.....
నిత్యం వీరి మధ్యన లక్షలాది రూపాయల చేతులు మార్పిడి.....



**మల్కాజిగిరి,జులై17 (నేటి మన దేశమ్ (ప్రతినిధి )**మల్కాజ్గిరి సర్కిల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా వినాయక నగర్ , మౌలాలి డివిజన్ లోని డి వి టౌన్ షిప్ ప్రాంతం లో ఓ నిర్మాణ దారుడు స్టిల్ట్ ం టూ అనుమతులు పొంది మరో అంతస్తు అదనముగా వేశారు. మచుకకు ఇది ఒకటే అనుకునేరు! మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో పుట్టగొడుగుల అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ వాటిపై చర్యలు తీసుకుని నాధుడే కరువయ్యారు.ఓవైపు ఉన్నదా అధికారులలో, మరోవైపు కిందిస్థాయి సిబ్బంది లోపాయకారి ఒప్పందాలతో ఇలాంటి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారని ప్రజాసంఘాల నాయకులు స్థానిక ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## టౌన్ ప్లానింగ్ అధికారులకు చెట్టు కింద ఉండే బ్రోకర్ దిశా నిర్దేశం....

తాను చెప్పిన నిర్మాణానికి నోటీసులు అందించాలన్న ఆక్రమణదారులు వద్ద నుంచి డబ్బులు వసూలు చేయాలన్న ఈ చెట్టు కింద బ్రోకరే కీలక పాత్ర వహిస్తున్నారన్నది జగమెరిగిన సత్యం అని ఆ బ్రోకర్ బాధితులు లబోదిబోమంటున్నారు. నిన్నటి వరకు టౌన్ ప్లానింగ్ చైర్మన్ బిక్షపతితో భేరసారాలు కుదుర్చుకున్న చెట్టుకింద బ్రోకర్ ప్రస్తుతం మరో అవతారం ఏతెందుకు మరో న్యాక్ అధికారిని గ్రిప్లో పెట్టుకునేందుకు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నాడని బహిరంగ సమాచారం. గత కొన్ని నెలలుగా టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ బిక్షపతి పై అవినీతి ఆరోపణలు రావడంతో డిప్యూటీ సిటీ ప్లానర్ అతనిని ఆఫీస్ వరకే పరిమితి చేయడం జరిగిందని విశ్వసనీయ సమాచారం. మల్కాజ్గిరి సర్కిల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన అధికారుల కంటే ముందే ఆ బ్రోకర్ లు ఆ నిర్మాణం వద్ద ప్రత్యక్షమై అంతా తానే చూస్తానని నమ్మబలికి లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఇక్కడ స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. చెట్టుకింద బ్రోకర్ కు టౌన్ ప్లానింగ్ అధికారులు మొత్తం దాసోహమయ్యారంటే వారి మధ్య నిత్యం లక్షలాది రూపాయల బేరసారాలు కొనసాగుతున్నాయని సర్కిల్ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ బ్రోకర్ నిర్మాణదారునికి వివిధ రకాలుగా సలహాలు ఇస్తూ మంత్రి హరీష్ రావు క్లాస్ మెట్ నని,మరోమారు కేటీఆర్ పి ఏ కు బంధువులమంటూ అధికారులను బురిడీ కొట్టిస్తున్నారు.త్వరలోనే టౌన్ ప్లానింగ్ అధికారులకు చెట్టు కింద ఉండే బ్రోకర్ కు మధ్యన జరిగే లావాదేవీలపై ఉన్నతాధికారులు ఏసీబీ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టినట్లు సమాచారం.టౌన్ ప్లానింగ్ అధికారులు సర్కిల్లోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు పేర్కొంటున్నారు.

# యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్, జూలై 17 నేటి మన దేశమ్ ప్రతినిధి...** యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దర్శించుకున్నారు.దర్శనం అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ఉండాలని మూడవసారి హేట్రిక్ ముఖ్యమంత్రి అవ్వాలని, దేశ రాజకీయాల్లో వారు కీలక పాత్ర పోషించాలని, రాబోయే కాలంలో వారు భారతదేశానికి ప్రధానమంత్రి అవ్వాలని వారికి అ శక్తులను లక్ష్మీనరసింహస్వామి ప్రసాదించాలని కోరినట్టు తెలిపారు. లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న కుటుంబ సభ్యులు వాణి,లావణ్య, సోయిఘండ్,గౌతమ్, శ్రీ చరణ్ అక్షయ్ సమీక్ష మొదలగువారు ఉన్నారు.

# పాత్రికేయుడు కిరణ్ మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు

## ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



**కోరుట్ల, జూలై 17(నేటి మనదేశమ్ (ప్రతినిధి):**: దిశ కోరుట్ల ఆర్సీ గుండేటి కిరణ్ మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్ అన్నారు.. ప్రజల పక్షాన వార్త కథనాల వ్రాసి అధికారులు ,ప్రజాప్రతినిధుల ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారన్నారు.. అతి పిన్న వయస్సు లోనే అకాల మరణం పొందిన కిరణ్ మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు ఆ భగవంతుడు శాంతిని చేకూర్చాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.కిరణ్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# అమ్మ వారి తొట్టెల ఊరేగింపులో అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, జులై 17 నేటి మన దేశమ్ ప్రతినిధి...** లాలాపేట్ ఇందిరానగర్ బి కాలనీ లక్ష్మీ నగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివ శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి పలహారం బండి ఊరేగింపులో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ యూవ నేతలు రామేశ్వర్ గౌడ్, కిషోర్ గగౌడ్, త్రినేత్ర గౌడ్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానిర్వహకుడు శివశంకర్ ను పద్మారావు గౌడ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కోళ్ల వెంకటేష్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వేణు గోపాల్ రెడ్డి,నాయకులు సునీల్ ముదిరాజ్, నాగేశ్వర రావు గౌడ్, కృష్ణ స్వామి తో పాటు పలువురు పాల్గొన్నారు.



# పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి

కోర్టు తీర్పులలో శిక్షల శాతం పెరిగేలా కృషి చేయాలి
జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



**జగిత్యాల, జూలై 17(నేటి మనదేశమ్ (ప్రతినిధి):**:పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సూచించారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కోరుట్ల, మల్యాల సర్కిల్ పోలీస్ అధికారులతో నిర్వహించిన నెల వారి క్రైమ్ మీటింగ్ సమావేశంలో గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపించి వాటి సంఖ్యను తగించేలా కృషి చేయాలని అన్నారు .ఇందుకోసం కోర్టులలో న్యాయమూర్తులతో చర్చించి కేసుల పురోగతి, విచారణ విషయాలలో అధికారులంతా చురుకుగా పని చేయాలని సూచించారు. ఇదే సమయంలో కోర్టు కేసులలో శిక్షల శాతం మరింత పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని అన్నారు.దొంగతనాలు జరగకుండా రాత్రి పూట గస్తి బీట్లు, పెట్రోలింగ్ నిర్వహించాలని 100 కాల్ కి వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందజేయలని అన్నారు.ఈ సమావేశంలో డిఎస్పీ లు రవీంద్ర రెడ్డి, శ్రీనివాస్ సి.ఐ కోటేశ్వర్, ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ లు,డీసీఆర్బీ, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ సోయంను కలిసిన ఉర్దూ జర్నలిస్టులు.



**అదిలాబాద్ జులై 17 (నేటి మన దేశమ్ ప్రతినిధి.**పట్టణంలోని ఎంపీ సోయంబాపు రావును ఉర్దూ జర్నలిస్టులు సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.జర్నలిస్టులకు రైల్వే పాసులు పునరుద్ధరించాలని కోరారు.ఈ సందర్భంగా ఎంపీ స్పందిస్తూ సమస్య కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం ఏ విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు షాహిద్ అహ్మద్ ద్ తవక్కల్ అధ్యక్షన జర్నలిస్టులు మహబూబ్,అన్వర్,ఖీజర్, అమీమ్,అష్వాక్ ఉన్నారు.

# పారమితలో ఘనంగా బోనాల పండుగ

**కరీంనగర్ జూలై 17 ( నేటి మనదేశమ్ ప్రతినిధి ) :** స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో ఆషాడ మాస బోనోత్సవాల్ని పారమిత పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు రావు అమ్మవారికి జ్యోతి ప్రజ్వలన చేసి బోనం ఎత్తి కార్యక్రమాన్ని ప్రారంభించారుఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్వయంగా బోనాలు ఎత్తుకుని పులివేషాలు, పోతురాజుల వేషాలు ధరించి డప్పు సప్పుల్ల కొలాహలంతో సందడి చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించారు ఈవైనం అంబరాన్నంటింది . విద్యార్థులు చేసిన సాంస్కృతిక



కార్యక్రమాలు ఆద్యంతం మంత్ర ముగ్ధులను చేశాయి. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు చెప్పిన అమ్మవారి భవిష్యవాణి స్వయంగా అమ్మవారు పారమిత పాఠశాలకు వచ్చి ఆశీర్వదించిన ఆశీర్వచనాలు వీనులవిందుగా అందరినీ ఆశ్చర్యచకితులను చేసింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు స్వయంగా బోనాలు ఎత్తుకుని ,అమ్మవారికి బోనాలు సమర్పించి, అమ్మవారి భవిష్యవాణి స్వయంగా వివరించే విధానం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు మన సంస్కృతిని నేర్చుకుని ముందుకు తీసుకువెళ్ళే విధానం పట్ల ఆనందం వెల్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు , ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు,మిత్రులకు పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు , రశ్మిత, వినోదరావు, వి. యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, రితేష్ మెహత, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ,తిరుపతి రావు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

# హమాలి రేట్ల పెంపు కోసం ఎమ్మెల్యే కు వినతి...



**బెల్లంపల్లి జూలై 17 నేటిమనదేశమ్** హమాలిల రేట్లు పెంపు కోసం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కి వినతి పత్రం అందజేశారు..బెల్లంపల్లి పట్టణంలో పనిచేస్తున్న హమాలిల రెట్లు పెంచాలని గత 7 నెలలుగా ఫెర్టిలైజర్ షాపుల యజమానులతో ఎన్నో సార్లు చర్చించిన షాపుల యజమానులు పట్టించుకోవడం లేదని అందువల్ల హమాలిలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫెర్టిలైజర్ షాపుల యజమానులతో చర్చలు జరిపి హమాలిలకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కు కలిసి వినతిపత్రం అంద చేశారు.హమాలీల రెట్లు పెంచకపోతే, హమాలీ పని బంద్ పిలుపునిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కౌన్సిలర్ రాజలింగు, జడ్పీ జిల్లా వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, ఎంపిపి గోమాస శ్రీనివాస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి కొమ్మెర లక్ష్మణ్ హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# బహుజనుల బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న టీఎస్ హెచ్ డి సి చైర్మన్ చింత ప్రభాకర్



**సంగారెడ్డి జులై17 (నేటి మన దేశమ్ ప్రతినిధి )**సంగారెడ్డి పట్టణంలో జరిగిన బహుజన బోనాల మహోత్సవానికి ముఖ్య అతిథులుగా టీఎస్ హెచ్ డి సి చైర్మన్ చింత ప్రభాకర్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు బహుజనుల మహిళలకు బోనం ఎత్తిన అనంతరం ఎస్పీ నివాసం పక్కన ఉన్న నల్ల పోచమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక వేడుకలను నిర్వహించిన టీఎస్ హెచ్ డి సి చైర్మన్ చింత ప్రభాకర్ ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ లు బోనాలు ప్రారంభించారు వారు మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని అలాగే సకలంలో వర్షాలు పడి పడిపంటలు ఉండాలని ఎలాంటి వైరస్లు దరిచేరకుండా ప్రజలను సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు కళాకారుల వేషాలు ప్రత్యేకత ఆకర్షణగా అందరిని ఆకట్టుకున్నాయి బోనాలతో ఊరేగింపుగా బహుజనుల మహిళలు జిల్లా పరిషత్ నుండి దుర్గమ్మ దేవాలయం వద్దకు వెళ్లి అమ్మవారికి సమర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి వైస్ చైర్మన్ లతా విజేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు కౌన్సిలర్లు నక్క నాగరాజు గౌడ్ వాణి శ్రీనివాస్ యశ్వంత్ నర్సింలు బైండ్ల అశోక్ మాజీ కౌన్సిలర్ కసిని శ్రీకాంత్ దుర్గేష్ శ్రీనివాస్ మహిళలు తదితరులు పాల్గొన్నారు,

# మురికి కాలువ పనులు వెంటనే చేపట్టాలి



**కరీంనగర్ జూలై 17 ( నేటి మనదేశమ్ ప్రతినిధి ) :** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1 వ డివిజన్ లో గల చంద్రపురి కాలనీలో సిపిఎం నగర కమిటీ పర్యటించింది. మురికి కాలువలు పొడై మురుగునీరు అంతా ఇండ్లలోకే వస్తుందని చంద్రపురి కాలనీ ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూగత 24 సంవత్సరాలుగా చంద్రపురి కాలనీలోని పేదలు,కార్మికులు సరైన డ్రైనేజీ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, స్మార్ట్ సిటీగా ఎంపికైన కరీంనగర్ లో విలీన గ్రామాలను విస్మరించారని, బడుగు బలహీన వర్గాలు పేదలు అధికంగా ఉన్న వాడలను ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నగర ప్రజల ముక్కు పిండి పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ సౌకర్యాలు కల్పించడంలో లేదని హేద్దవ చేశారు. గతంలో టెంపరరీగా ఉన్న డ్రైనేజీ నీరు రైల్వే స్థలంలోకి వెళ్లేదని, రైల్వే అధికారులు మురికి కాలువలకు అడ్డుకట్ట వేయడంతో ఆ నీరు అంతా పేద ప్రజల ఇండ్లలోకి వచ్చి దుర్గంధం వెదజల్లుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అసలే జ్వరాల సీజన్, ఆపై మురుగునీరు రావడంతో ఇంటికి ఒకరు మంచాన పడుతున్నటువంటి దుస్థితి ఉందని పేర్కొన్నారు. దీని మూలంగా 60 కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని దోమలు, పందులు స్వైప్త విహారం చేస్తున్నాయని అసలే డెంగ్యూ ప్రబలుతుందని ఆవేదన వ్యక్తం చేశారు . మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వీడి ఇప్పటికైనా స్పందించి రెండు రోజుల్లోగా తాత్కాలికంగా నైనా మురికి నీరు బయటకు పోయే విధంగా కృషి చేయాలని, అనంతరము శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. లేదంటే 60 కుటుంబాలను తీసుకొచ్చి మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనివాస్,నగర కమిటీ సభ్యులు పున్నం రవి,కొంపల్లి సాగర్,చంద్రపురి కాలనీ ప్రజలు జి. సుధీర్,కిషన్,శంకరయ్య, వజ్రమ్మ,లక్ష్మి ,రాజేశ్వరి, రాము,శారద,సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను పరిశీలించిన స్పీకర్ పోచారం శ్రీనివాస్



**కామారెడ్డి, జూలై 17. (నేటి మనదేశమ్ ప్రతినిధి)**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పురపాలక సంఘం పరిధిలోని కల్కి చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న పార్కు నిర్మాణ పనులను స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ పట్టణం బ్యూటీ లోకేషన్లో భాగంగా స్థానిక కల్కిచెరువును నాలుగు కోట్ల రూపాయలతో మల్టీ జోన్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మంత్రి కేటీఆర్ సహకారంతో టి యు ఎఫ్ ఐ డి సి పథకం కింద మంజూరైన నిధులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు.

# సీసీ కెమెరా మహిళల రక్షణకు.. నేరాల అదుపుకు ఉపయోగపడుతుంది..

ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,



**ఎల్.బి నగర్, జూలై 17,(నేటి మనదేశమ్):** శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడతాయని విజయపురి కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా కాలనీలో అసాంఘిక కార్యకలాపాల నివారణకు, మహిళల రక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు రక్షణ ఇస్తుందని ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని నాగోలు డివిజన్ జైపూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఒక్క సీసీ కెమెరా వంద మంది కానిస్టేబుల్లతో సమానమని తెలిపారు. కాలనీ వాసులంతా కలిసి ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం సంతోషించదగ్గ విషయమని, ఎప్పుడైనా ఈ ప్రాంత వాసులకు ఎటువంటి అవసరం ఉన్న నన్ను సంప్రదిస్తే వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,నాగోలు డివిజన్ భారాస పార్టీ అధ్యక్షుడు చిరంజీవి,మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి,రామకృష్ణారెడ్డి,జంగయ్య,రవి,రమేష్,శిల్పారెడ్డి,శంకర్ వెంకటరమణ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు సాగుదారులపై ప్రభుత్వం నిర్లక్ష్యం

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు

**వేములవాడ, జులై17 (నేటి మన దేశమ్ ప్రతినిధి ):** వేములవాడ రూరల్ మండలాల సీపీఐ కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో 8 మండలాలలో 67 గ్రామాలను ఐదు వేలకు పైచీలు పోడు సాగుదారులు హక్కు పాత్రల కోసం దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంతో జిల్లాలో కేవలం 1614కి మాత్రమే పట్టాలిచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, కెసిఆర్ తండాలలో కుర్చీ వేసుకొని కూర్చుని, పోడు భూములు సాగు చేసుకుంటున్నటువంటి ప్రతి కుటుంబానికి హక్కు పత్రాలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. కానీ తొమ్మిది సంవత్సరాలు గడిచినప్పటికీ హామీ నెరవేరలేదని మండిపడ్డారు. తూతూ మంత్రంగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాకు కొన్ని ఇచ్చేసి, చేతులు దులుపుకునే కార్యక్రమానికి కేసీఆర్ ప్రభుత్వం పూనుకున్నదని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం ఈనెల 20వ తారీఖున సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం ముందు పోడు భూములు సాగు చేసుకుంటున్నా అర్హులైన పేదలందరికీ పట్టాలివ్వాలని ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ ధర్నాలో పోడు భూములు హక్కు పత్రాలు రాని వాళ్ళందరూ పాల్గొని, ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా ఈ భూముల కోసం గత 40 సంవత్సరాలుగా హక్కు పత్రాల కోసం పోరాటం జరుగుతూనే ఉందని, అనేకమంది పైన కేసులు నమోదయ్యాయని తెలిపారు. అక్రమంగా పెట్టిన కేసులు అన్నిటిని కూడా ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సిపిఐ ఎల్లా దేవరాజు, సిపిఐ నాయకులు గాజుల పోశెట్టి, కుమ్మరి చిన్న కొమురయ్య, డప్పు శీను, తాటికొండ శీను, కోరేపు శీను తదితరి సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలలో పోతురాజులు వేసిన నృత్యంలో

# స్టెప్పులు వేసిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి




**సంగారెడ్డి జులై17 (నేటి మన దేశమ్ ప్రతినిధి )**సంగారెడ్డి పట్టణంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన దుర్గమ్మ తల్లి బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో స్థానిక ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాల్గొని ఈ మేరకు డప్పు చప్పుల మధ్య పోతరాజుల విన్యాసాలు వేసిన చిందులకు ఎమ్మెల్యే కూడా స్టెప్పులు వేస్తూ వారితో కలిసి నృత్యాలు చేశారు ఎమ్మెల్యే తో పాటు పలువురు నాయకులు కూడా పాల్గొని స్టెప్పులు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు పట్టణ ప్రజలకు ఉండాలని అలాగే సకలంలో వర్షాలు కురిసి రైతన్నలకు పంటలు బాగా పండాలని ఆయుర్ ఆరోగ్యలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు ప్రత్యేకంగా ఐబీ నుంచి అమ్మవారి శకటాలతో ఊరేగింపుతో భవాని మందిరం వరకు జాతరలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి పీసీసీ రాష్ట్ర కార్యదర్శి తోపాజి అనంత కిషన్ మహేష్ గౌడ్ సుధాకర్ కూన సంతోష్ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సంగారెడ్డి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు



**సంగారెడ్డి జులై17 (నేటి మన దేశమ్ ప్రతినిధి )** ముదిరాజ్ బోనాల సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఇస్మాయిల్ ఖాన్ పేట గౌడ చర్ల గ్రామాలలో జరిగినటువంటి ముదిరాజ్ బోనాల ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు ముదిరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆషాడ మాస బోనాల సందర్భంగా ముదిరాజ్ ఆధ్వరంలో స్థానిక ఐబి నుండి పాత బస్టాండ్ శ్రీ సంగమేశ్వర మందిరం వరకు శకటాల ప్రదర్శన పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణ నిలుస్తూ శ్రీ సంగమేశ్వర ఆలయం నుండి అమ్మవారి పలారం బండి మరియు మహిళామూర్తుల చే అమ్మవారికి ప్రత్యేక బోనాలు పూర విధులు గుండ తాళ్లపల్లి అమ్మవారి గుడి వరకు ఆకర్షణ నిలిచిందన్నారు ఇట్టి కార్యక్రమంలో ముదిరాజు పెద్దలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం ఎంతో సంతోషంగా ఉందని అలాగే ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని అలాగే సకలంలో వర్షాలు పడి పాడిపంటలు ఎలాంటి వైరస్లు దరిచేరకుండా ప్రజలను సుఖ సంతోషాలను ఉండాలని అమ్మవారి కోరుకున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు మందుల వరలక్ష్మి మరియు సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ నాయకులు పిట్టల రమేష్ వివిధ మండలాల కన్వీనర్లు యువకులు బిఆర్ఎస్ నాయకులు పిఎంఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# జన వాసంలో జింక ప్రత్యక్షం



**కామారెడ్డి, జూలై 17. (నేటి మనదేశమ్ ప్రతినిధి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఓ ఇంటిముందు చెట్ల పొదలలో జింక ప్రత్యక్షమైంది. దీంతో గమనించిన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారుల సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి అటవీశాఖ అధికారులు చేరుకొని జింకను పట్టుకునే క్రమంలో జింక తప్పించుకొని రైల్వే ట్రాక్ మీదుగా రంగంపేట వైపు నుంచి పోసానిపేట అటవీ ప్రాంతంలోకి వెళ్లిపోయింది. గత నెల రోజుల నుంచి రెండుసార్లు జిల్లా కేంద్రంలో జనవాసాల లోనికి జింక రావాడంతో ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వేటగాళ్లే జింకను వేటాడి తీసుకోవచ్చు ఉంటారని స్థానికులు, అటవీశాఖ అధికారులు అనుమానిస్తున్నారు. గత 15 రోజుల క్రితం కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని బాలికల బీసీ వసతి గృహం వద్ద జింక గాయాలతో ప్రత్యక్షమైంది. దీంతో స్థానికులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీశాఖ అధికారులు జింకను పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. దీంతో జింకలను వన్యప్రానులు వేటగాళ్లు వేటాడి తీసుకోవచ్చు ఉంటారని స్థానికులు అనుమానిస్తున్నారు.



# జిడికె 2, 2ఏ ఇంక్లైన్ సందర్శించిన జీఎం

**పెద్దపల్లి జులై17 (నేటి మన దేశమ్ ప్రతినిధి )** ఆర్జి 1 ఏరియా జిడికె 2, 2ఏ ఇంక్లైన్ భూగర్భ గనిలోనీ 4 సీమ్ 4%ా%/16 ప్యానెల్ ను ఆర్జి 1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ గని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్యానల్ కి సంబంధించి రక్షణ సూచనలు ఇవ్వడంతో పాటు, ఉత్పత్తి, ఉత్పాదకతపై చర్చించారు. అదే విధంగా భవిష్యత్తులో గనికి సంబంధించి ఉత్పత్తి, ఉత్పాదకత మరియు రక్షణకు సంబంధించి తీసుకోవాల్సిన అంశాలను సూచించారు. జిడికె 2, 2ఏ గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ తప్పని సరిగా రక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు.జీఎంతో పాటు చంద్రశేఖర్ ఏజెంట్, గ్రూప్, అల్లం ఓదెలు 1 గ్రూప్ ఇంజనీర్, తిరుపతి కాలరీ మేనేజర్, డి.వెంకటేశ్వర్లు సేఫ్టీ ఆఫీసర్, మాధవ రెడ్డి సెక్షన్ ఇన్చార్జ్, కోల మల్లేశం పిట్ ఇంజనీర్, తిరుపతి ఈఈ, దామోదర్, సర్వే ఆఫీసర్ ఇతర అధికారులు ఉన్నారు.

# పేద అనారోగ్య బాధితులకు వరంగా సిఎం సహాయనిధి

– రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**రామగుండం జులై17 (నేటి మన దేశమ్ ప్రతినిధి )**పేద అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి ఒక వరమని, కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక ఇబ్బందులను సీఎంఆర్ఎఫ్ ద్వారా తొలగించడం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. కార్పొరేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన 20 మంది లబ్ధిదారులకు 8 లక్షల 75 వేల 5 వందల రూపాయల విలువైన చెక్కులను సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్ కింద సుమారు 13 కోట్ల రూపాయల వరకు చెక్కుల రూపేనా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ 9 ఏళ్లపాలనలో ఏదో ఒక పథకం ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరిందన్నారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా, ఆరోగ్యలక్ష్మి, అంగన్వాడి, కెసిఆర్ కిట్, గురుకుల పాఠశాలల ద్వారా రాష్ట్రంలోని అన్ని వయసుల వారికి, అన్ని వర్గాల వారికి ఏదో ఒక ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. పేద ప్రజల కోసమే పుట్టిన కారణజన్ముడు కేసీఆర్ అని, ఆయన చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలవాలన్నారు. ఇంకా రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాల్సి ఉందని, అందుకని రాబోయే ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీకే ఓటేసి, కేసిఆర్ ని హ్యాట్రిక్ సీఎంగా గెలిపించుకొని రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని



అందించడానికి జిల్లా కేంద్రాలకే పరిమితమైన మెడికల్ కళాశాలను గోదావరిఖనిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 330 పడకలతో, అధునాతన సౌకర్యాలతో, అన్ని విభాగాల ప్రత్యేక వైద్య నిపుణులు 24 గంటలు సేవలందిస్తున్నారన్నారు. ఈ సేవలను అవసరమైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, జడ్పీటీసి అముల నారాయణ, కార్పోరేటర్లు ఇంజపురి పులిందర్, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి, మహేందర్ రెడ్డి, సర్పంచ్ లు ధరని రాజేష్, గుమ్మల రవీందర్, బాదరవేణి స్వామి, నాయకులు నీల గణేష్, కాల్వ శ్రీనివాస్, మల్లయ్య, విజయ్ కుమార్, రాజేష్, సాగర్, పిల్లి రమేష్, వీరాలాల్, పీచర శ్రీనివాస్, బస్వరాజ్ గంగరాజు, ఇరుగురాళ్ల శ్రావన్, మెకల అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# పక్క భవనం నిర్మించాలి ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్...

**బెల్లంపల్లి జూలై 17 నేటిమనదేశమ్** బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలుర వసతి గృహం ను సోమవారం ఐక్య విద్యార్థి సంఘాల సందర్శించారు.ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న సదుపాయాలు సరిగా అందిస్తున్నార లేదా అని వసతి గృహంలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ వసతి గృహం శిథిలావస్థలో ఉండటం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,పలుమార్లుఅధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకపోవడం దారుణం,కాంట్రాక్టర్ చేసిన పనులకు బిల్లు కు రావడం లేదని మధ్యలోనే అపేసారని , అలా చేయడంతో వర్షా కాలంలో కురుస్తున్న వర్షాలకు భవనం ఎప్పుడు కులుతుంది అని విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని



కాలం వెళ్లదీస్తుతున్నారు, తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందని, ఓట్ల రాజకీయం చేస్తుంద ని, విద్యార్థుల ప్రాణా లతో, భవిష్య త్తుతో చెలగాట మాడుతుం దని,వెంటనే ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న వసతి గృహాన్ని తొలగించి నూతనంగా పక్క భవనాన్ని నిర్మించాలని ఐక్య విద్యార్థి సంఘాల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ఎ,ఐ,ఎస్,బి జిల్లాకార్యదర్శి అల్లి సాగర్, ఎ,ఐ,ఎఫ్,డి,ఎస్ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, టిజివిపి జిల్లా అధ్యక్షులుమురళి శ్రావణ్,పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులురెడ్డి చరణ్

# రాయికల్ కు రాత్రి బస్సు నడిపించండి

ఆర్టీసీ డిఎం ను కోరిన జనసేన నేత జనార్ధన్



**జగిత్యాల, జులై 17( నేటి మనదేశమ్ ప్రతినిధి)::** రాయికల్ మండల కేంద్రంగా 90 గ్రామాలకు అనుసంధానం ఉందని రాత్రి వేళల్లో, ఉదయం వేకువ జామున ఆర్టీసీ బస్సులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్ధన్ జగిత్యాల ఆర్టీసీ డిఎం కు ఇచ్చిన వినతిపత్రం లో కోరారు. సోమవారం రాయికల్ గ్రామస్తులు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న అంశంలో జగిత్యాల జనసేన నాయకులను సంప్రదించారు. ఈ సందర్భంగా స్పందించిన బెక్కం జనార్ధన్ రాయికల్ మండల కేంద్రానికి రాత్రి వేళల్లో ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్ ఆపరేటర్ల దోపిడీ పెరిగిందన్నారు. ప్రజల అవసరాన్ని బట్టి ఆటో డ్రైవర్లు, టాటా ఏసీ వాహన నిర్వాకులు తాము అడిగినంత ఇస్తేనే ప్రజలను రాయికల్ కు తరలిస్తున్నారన్నారు. ఇలాంటి నేపథ్యంలో గతంలో ఆర్టీసి ద్వారా కంట్రోలర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ఆర్టీస్ సేవలను అందించారని అదే తరహాలో రాయికల్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఆర్టీసీ డిఎం వెంకట నర్సప్ప స్పందించాలని వెంటనే రాత్రి వేళల్లో , వేకువజామున ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని బెక్కం జనార్ధన్ కోరారు. ఆయన వెంట రాయికల్ మండల అధ్యక్షులు కాసాయని మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి బత్తిని బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొద్దుల శివకుమార్, సెక్రటరీ అల్లే కార్తిక్, సుదర్శన్, మహేష్ తోపాటు పలువురు ఉన్నారు.

# అమావాస్య అన్నదానం ఎంతో ప్రాముఖ్యమైంది.

**జూబ్లీహిల్స్ జూలై 17. (నేటి మనదేశమ్ ప్రతినిధి)**అమావాస్యనాడు అన్నదానం చేయడం ఎంతో ప్రాముఖ్యమైన విషయమని రహమత్ నగర్ వర్తక సంఘం నాయకులు తాడికొండ కృష్ణమూర్తి గుప్తా, మాజీ కార్పొరేటర్ శ్యాంరావు ముదిరాజు తెలియజేశారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని రహమత్నగర్ చౌరస్తా వద్ద రహమత్ నగర్ వర్తక సంఘం ఆధ్వర్యంలో సోమవారం అమావాస్య అన్నదాన



కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయనేతలు మాట్లాడుతూ ఆకలిగా ఉన్న పేదలకు అన్నదానం నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రతినెలలో వచ్చే అమావాస్య రోజున ఈ విధంగా అన్నదానాన్ని చేసి పేదలకు ఒకపూట కడుపు నింపడం ద్వారా తాము సంతృప్తి చెందుతున్నామన్నారు. ఆర్థికంగా స్థిరపడిన వారంతా! అన్నదానంతో పాటుగా విద్య, వైద్యం తదితర విషయాల్లో కూడా నిరుపేదలకు సహాయ సహకారాలను అందించాలని సూచించారు. తొలుత పేదలకు అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఎఎ నాయకులు జి.నటరాజ్ యాదవ్: బి. ఆంజనేయులు యాదవ్, పల్లె చందర్ గౌడ్. పి.వి.బ్రహ్మానందం, ప్రభు, బి నాగార్జున తదితర సంఘం నేతలు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక పార్టీలు బిజెపి, కాంగ్రెస్.- ఎమ్మెల్యే జోగు రామన్న

**అదిలాబాద్ జూలై 17 (నేటి మన దేశమ్ ప్రతినిధి.**నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతుల ఆగ్రహానికి గురైన ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణలు చెప్పారని, వారిని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సైతం క్షమాపణలు చెప్పి తీరాలని ఎమ్మెల్యే అన్నారు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా మావల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా




పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం సూచనల మేరకు నిర్వహించిన సమావేశంలో భాగంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతకుముందు ట్రాక్టర్ లతో భారి ఎత్తున ర్యాలి నిర్వహించగా. ఎమ్మెల్యే స్వయంగా ట్రాక్టర్ నడిపి శ్రేణుల్లో ఉత్సాహం నింపారు.జై తెలంగాణ,జై జోగురామన్న నినాదాలతో సభ ప్రాంగణం మారుమోగింది.ఏర్పాటు చేసిన సమావేశంలో మూడు గంటల కరెంటు కావాలో,మూడు పంటలు కావాలో తేల్చుకోవాలన్న నినాదంతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతు బాగుపడితే సమాజం బాగుపడుతుందన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వారికి అన్నివిధాలా అండగా నిలుస్తోందని అన్నారు. పేర్కొన్నారు.మూడు గంటల విద్యుత్తు ఇస్తామన్న కాంగ్రెస్, మోటార్ లకు మీటర్లు పెడతామన్న బీజేపీలు అన్నదాతల మీద కక్ష సాధించే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ప్రతిపక్షాల వైఖరిపై గ్రామగ్రామాన తిరుగుబావుటా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. రైతులకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పేంతవరకు నిరసన కార్యక్రమాలు చేపడుతూ రైతులకు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే అన్నారు.కాంగ్రెస్ హయాంలో ఎదురైనటువంటి సమస్యలు పునరావృతం కాకుండా పనిచేస్తున్నటువంటి బిఆర్ స్ ప్రభుత్వానికి ప్రజానికం అండగా ఉండాలని కోరారు.గ్రంథాలయ, డిసిసిబి చైర్మన్లు రౌత్ మనోహర్, అడ్డి భోజారెడ్డి,జడ్పీటిసి రాజేశ్వర్, సర్పంచ్ దొగ్గలి ప్రమీల రాజేశ్వర్, ఎంపీపీసంగీతఏవన్,నాయకులూ,మడావి నారాయణ, విజయ్,ఆసిఫ్,సంతోష్,శ్రీనివాస్, అభిమాన్,గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాల మహోత్సవాలు



**వేములవాడ, జూలై17 నేటి మన దేశమ్ ప్రతినిధి** వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర మహోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి.ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.తదనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అషాడ మాసం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలను మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించామన్నారు.తమ ఆరాధ్య దైవమైన మహంకాళీ అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించుకున్నారని తెలిపారు.అమ్మవారి ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ,సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.మూడు రోజుల పాటు అమ్మవారి సేవలో పాల్గొన్న మహిళలలు,యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజాప్రతినిధులు,మీడియా సోదరులు, పోలీస్ శాఖ,పట్టణ ప్రముఖులకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు,భక్తులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి కామ్రేడ్ రేగుంట చంద్రశేఖర్...

**బెల్లంపల్లి జూలై 17 నేటిమనదేశమ్** బెల్లంపల్లి లో గత 12 రోజులుగా గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న సిబ్బంది వేతనాలు పెంచాలని, సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్ల ను పంచాయితీ సహాయ కార్యదర్శిలుగా నియమించాలని డిమాండ్ చేస్తూ గత 12రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయితీ సిబ్బంది సమ్మె చేస్తున్నారు.గ్రామ పంచాయితీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు సోమవారం బెల్లంపల్లి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ రేగుంట చంద్రశేఖర్, సీపీఐ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో అతి తక్కువ వేతనాలతో కార్మికులు పనిచేస్తున్న వాళ్లకు వేతనాలు పెంచకపోవడం సరైనది కాదన్నారు. పంచాయతీ కార్మికుల వలనే పల్లె ప్రగతి విజయవంతం అయిందని గుర్తు చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని సీపీఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, బికెఎంయు జిల్లా కార్యదర్శి గుండా చంద్రమాణిక్యం, జిల్లా సమితి సభ్యులు బియ్యాల ఉపేందర్, నాయకులు సింగారావు భరత్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తేవండి

*బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్పి కి కోరిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్*

*బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడుకి సన్మానం*

**ఆసిఫాబాద్ జులై 17, ( నేటి మన దేశమ్ ప్రతినిధి) :** బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం రోజున బోథ్ లో నిర్వహించే కార్యక్రమానికి ఆసిఫాబాద్ మీదుగా వెళ్లే క్రమంలో జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం ( టీయూడబ్ల్యూజే - ఐజేయూ ) ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ఇంట్లో కొంత సేపు అగారు . ఈ సందర్భంగాఆతిథ్యం ( టీ ఫిన్) స్వీకరించారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇప్పటివరకు ఇండ్ల స్థలాలు ఇండ్లు మంజూరు కాలేదని సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇప్పటివరకు నెరవేర్చకపోవడం బాధాకరమని జర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇండ్ల మంజూరు తో పాటు జర్నలిస్టుల సమస్యల పరిష్కరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను కోరారు . జర్నలిస్టుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం తమ పార్టీ పోరాడుతుందని ఆర్ఎస్పి పేర్కొన్నారు. అనంతరం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సీడం గణపతి , బీఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ఆర్షద్ హుస్సేన్ , బీఎస్పీ జిల్లా ఇన్చార్జి సోయం చిన్నయ్య లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ లీగల్ అడ్వైజర్ కిషోర్ , బీఎస్పీ ఆసిఫాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు బుక్యా రాజు , నాయకులు ఖాజా మొయినుద్దీన్ , అలీ బీన్ అవాద్, యాఖుబ్ తదితరులు పాల్గొన్నారు.



# జోగురామన్న చేస్తున్న అభివృద్ధి పనులకు తర్రోడ వంతెన ఒక నిదర్శనం



**అదిలాబాద్ జులై 17 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** 2018లో కృంగిపోయిన తరొడ వంతెన యొక్క పునర్నిర్మాణం ఇప్పటికీ నోచుకోక ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా బిజెపి జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ తరొడ వంతెనను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైనాథ్,బేల మండలాలు ఆదిలాబాద్ నియోజకవర్గంలోకి రావా? ఇది జోగు రామన్న పరిధి కాదా? అని ప్రశ్నించారు. బడికి వెళ్ళే చిన్న చిన్న పిల్లలు,వృద్దుల బాధలు చూస్తే నీ మనసు కరగడం లేదా? అని అన్నారు.ఏ పనులలో అయితే కమిషన్లు వస్తాయో,ఏ పనులలో లంచాలు దొరుకుతాయో ఆ పనుల మీద మాత్రమే జోగు రామన్న శ్రద్ధ ఉంటుంది,అంతే కానీ ఈ పేద ప్రజల బాధలు జోగు రామన్న పరిధిలోకి రావని అన్నారు.రెండు మండలాల ప్రజలు పడుతున్న ఇబ్బందుల గ్రహించిన కేంద్ర ప్రభుత్వం సంవత్సరం కిందటే ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేసినప్పటికీ, భూములను సేకరించి ఇచ్చే సత్తా కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే కి లేదని,వీరు ప్రజల బాగోగులను కోరుకుంటే ఇప్పటికే భూములను సేకరించి కేంద్రానికి ఇచ్చేదని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులు కూడా రాలేని పరిస్థితి ఉందని,జోగు రామన్న ఒక్క పది రోజులు నువ్వు జైనాథ్ లేదా బేల మండలాల్లో నివసించు అని,నీకు ఏదైనా ఆపద వస్తే ఎలా తీసుకొని వెళ్తారో ఇక్కడి ప్రజలు చూస్తారు అని ఏద్దేవా చేశారు.ఇప్పటికి అయిన ఆదిలాబాద్ ప్రజలు ఆలోచించాలని,ఇప్పటికీ మన ఆదిలాబాద్ వెనుకబడిన ప్రాంతంగా ఉండడానికి కారణం జోగు రామన్న కాదా? అని,ఇకనైనా మేల్కొని ఈ నిరంకుశ పాలనను తరిమి కొట్టి మన ఆదిలాబాద్ అభివృద్ధి లో మనమందరం భాగస్వామ్యులము అవ్వాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జైనథ్ మండల అధ్యక్షులు రందస్,రమేష్. గజనన్,రత్నాకర్ రెడ్డి వెంకన్న ముకుంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్వీపర్ల సమస్యలు పరిష్కరించండి-బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట జూలై 17 నేటి మన దేశమ్ నిధి** జిల్లా ప్రభుత్వ పాటశాల స్వీపర్ల సంఘం నిరాహారదీక్షలు 17వరోజు కు చేరుకున్నాయి.భువనగిరి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ముందు వారు చేస్తున్న నిరసన దీక్షకు లిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల ఐలయ్య సంఘీభావం తెలిపారు.వారికి ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటామన్నారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.1623 రూపాయలు,4000 రూపాయలు ఇస్తున్న వారందరికీ 27000రూపాయల కనిస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు.స్వీపర్ల అందరిని ఫుల్ టైం స్వీపరల్గా ప్రభుత్వం గుర్తించాలని తెలిపారు.61సంవత్సరాలు నిండిన వారిని తొలగించిన వారికి బెనిఫిట్ ఇవ్వాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు.అన్ని పాఠశాలల్లో స్వీపర్ల నియామకం చేయాలని తెలిపారు.అర్హులైన స్వీపర్లను పర్మెనెంట్ చేయాలని ఈ మొండి ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి సమస్యలు తీరుతాయని ధీమా వ్యక్తం చేశారు.వెంటనే విరి సమస్యలు పరిష్కరించాలని,లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న నిరసన వ్యక్తం చేస్తామని బీర్ల ఐలయ్య ప్రభుత్వన్నీ హెచ్చరించారు

# ఆలేరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా

**యాదగిరిగుట్ట జులై 17 నేటి మన దేశమ్ ప్రతినిధి** జిల్లా బొమ్మలరామారం మండలం ఆయా గ్రామాల్లో బూత్ అధ్యక్షులను కలిసి రాష్ట్ర పార్టీ ఇచ్చే పలు కార్యక్రమాలను మనమందరం కలిసి విజయవంతం చేస్తూ,రానున్న రోజులో ఆలేరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడమే మన లక్ష్యం అంటూ వారితో ముచ్చటిస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్వీరితో పాటు ఈ కార్యక్రమంలో సూదగాని హరిశంకర్ గౌడ్ గారు,పడాల శ్రీనివాస్ గారు,మండల అధ్యక్షులు జక్కర్ల ఆనంద్ గౌడ్ మరియు బిజెపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సోమావతి అమావాస్య సందర్భంగా జిల్లా అంతట ప్రత్యేక పూజలు



**కామారెడ్డి, జులై 17 .(నేటి మనదేశమ్ ప్రతినిధి)**సోమావతి అమావాస్య సందర్భంగా కామారెడ్డి జిల్లా భిక్కనూరు, పిట్లం మండల కేంద్రంలోని ఆలయాల్లో మహిళలు ఉదయాన్నే ఆలయాలకు చేరుకుని రావి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం తో కలిసి వచ్చే అమావాస్యని సోమావతి అమావాస్య అంటారని తెలిపారు . ఈ అమావాస్య సందర్భంగా మహిళలు రావి చెట్టు చుట్టూ 108 ప్రదర్శనలు చేస్తారని , ఇలా చేయటం ద్వారా నిండు నూరేళ్ళు సౌభాగ్యం తో ఉంటారని అంతేకాక ఏమైనా దోషాలు ఉంటే తొలిగి పోతాయని భక్తుల విశ్వాసం అని తెలిపారు . కార్తీక మాసంలో సోమవారం అమావాస్య రావటం ఎంతో విశేషం అని , శివుడికి ఉదయాన్నే పూజలు నిర్వహిస్తే సఖల దోషాలు హరిస్తాయని అన్నారు .

# గ్రామపంచాయతీ వర్కర్స్ రేపు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముందు ధర్నాను విజయవంతం చేయండి


*ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి నరసింహా*

**నారాయణపేట జులై17(నేటి మన దేశమ్ ప్రతినిధి)**నారాయణపేట మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు కొనసాగుతున్న గ్రామపంచాయతీ వర్కర్స్12వరోజు సమ్మె మద్దతుగా అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజి పాల్గొని మాట్లాడారు జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకురాష్ట్రవ్యాప్తంగా దశల వారి పోరాటాలలో భాగంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి య ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ఈ సమ్మెకు మద్దతుగా గ్రామపంచాయతీ సిబ్బందినందరినీ పర్మనెంట్ చెయ్యాలి పంచాయతీ కార్మికులకు జీఓ నెం.60 ప్రకారం వేతనాలు పెంచాలి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి అన్నారు ప్రమాదంల్లో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం అందించాలన్నారుగ్రామాల్లో చెత్తాచెదారం, మానవుల జంతువుల మనం కుళ్లిపోయిన శవాల తొలగింపు మురికి కాలువలను శుభ్రం చేస్తూ నిత్యం మలినాలతో సహజీవనం చేస్తున్నారు అన్నారువేతనాలు ఇవ్వాలని చెపుతున్నప్పటికీ ఆ బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకుంటున్నాయి



అన్నారుప్రజల అవసరాలకు అనుగుణంగా పంచాయతీల్లో కొత్త కార్మికులను నియమించారు నియమించిన కార్మికులకు పంచాయతీలలో అతి తక్కువ వేతనాలకు పనులు చేస్తున్నారు అన్నారురాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం. 51 తీసుకొచ్చి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశ పెట్టింది వివిధ రకాల కేటగిరిలను రద్దుచేసి కాలం పట్టిన కారోబర్, బిల్ కలెక్టర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బ చేసింది అన్నారుసిబ్బందితో నైపుణ్యం లేని పనులు చేయించడంతో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారుగ్రామంలో పంచాయతీలకు కొత్తగా ట్రాక్టర్లు కేటాయించిన తర్వాత పంచాయతీ కార్మికులతోనే డ్రైవింగ్ చేయించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడం లేదు ఫలితంగా కార్మిక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అన్నారుబిజెపి ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పేరుతో అట్టహాసంగా కార్యక్రమాలను ప్రారంభించి ఫోటోలకు పోజులిస్తూ వాటి యాడ్స్ కొరకు వేల కోట్ల ప్రజా దానాన్ని వృధా చేసింది. బిజెపి రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, అర్షక ప్రజా వ్యతిరేక విధానాలను దూకుడుగా అమలు చేస్తోంది ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడి దారులకు కారుచౌకగా అమ్మేస్తుంది కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక కట్టాలాను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసింది అన్నారుకనీస వేతన చట్టాన్ని అమలు చేయడం లేదు పేదవాన్ని తన్నీళ్ళ తీసుకోవాల్సిన చేతులతో అరకొరగా ఉన్న విద్య వైద్యం తదితర సబ్సిడీ లను రద్దు చేసింది అన్నారుడీజిల్ పెట్రోల్ వంటగ్యాస్ ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచింది అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాజు వెంకటయ్య, హనుమంతు,రవి రాజు రాయప్ప, కృష్ణయ్య, చంద్రమౌళి, రవి మాణిక్యప్ప, మహేష్, నరసింహులు అంజిలప్ప గోవిందు, కృష్ణయ్య, భగవంతు, హనుమంతు, చంద్రమౌళి రవి, లక్ష్మి భారతమ్మ తదితరులు పాల్గొన్నారు

## అలయన్స్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో న్యాయవాదులకు సన్మానం



**కోరుట్ల జులై 17 (నేటి మనదేశమ్ ప్రతినిధి)::** న్యాయవాద వృత్తి తోపాటు సామాజిక సేవ రంగంలో అలయన్స్ క్లబ్ ద్వారా సేవలను అందిస్తున్న న్యాయవాదులు అలై. కటుకం రాజేంద్రప్రసాద్, అలై. ఐత సంధ్య, అలై. గోనె రాజేష్ ఖన్నా లను అలయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ప్రపంచ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలయన్స్ క్లబ్ కోరుట్ల ద్వారా గత పది సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొనడం వృత్తి రీత్యా న్యాయవాదులైనప్పటికీ ప్రవృత్తి సామాజిక సేవగా ముందుకు రావడం అభినందనీయమని జిల్లా గవర్నర్లు అలై .కటుకం సురేందర్, అలై .కైలాస నాగేశ్వర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు అలై పాటిల్ ధరందీప్ ,సెక్రటరీ గోనె శ్రీహరి, అలై .కటుకం మల్లికార్జున్, క్లబ్ ప్రతినిధులు, అలై .చింతకింది ప్రదీప్, కటుకం రాజశేఖర్ ,మహిళా క్లబ్ సభ్యులు సురేఖ, కళ్యాణి దేవిశ్రీ, పాల్గొన్నారు

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from # 5-5-426, M.J. Road, Hyderabad and Printed at SKYLINE PRESS, # D.No. 5-5-426, M.J. Road, Hyderabad - 500 001 . Ph: 24734846, 9550554323, E-mail: netimanadesam96@gmail.com